# విశ్వాసము మరియు సిద్ధాంతము - నిబంధనలు

## నిబంధన - I (దేవుడు)[2]

నికేయ సభాశాసన అంగీకారము ప్రకారము[3] భాగవద్దత్తమైన ఒకే ఒక అంతస్తత్త్వము ఉన్నారనియు, యిదియే[2] దేవుడని పిలువబడుచున్నదనియు, అదియే నిజముగా దేవుడనియు, యీ ఒకే ఒక దైవ అంతస్తత్త్వములో సమానమైన శక్తి గలిగి, సమానమైన నిత్యత్వము కలిగిన ముగ్గురు వ్యక్తులు : తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మయైన దేవుడు, ఉన్నారనియు మేము ఏకగ్రీవముగా అంగీకరిచి బోధించుచున్నాము. ఈ ముగ్గురును ఒకే దైవ అంతస్త్వము, విబజింపబడనివారును నిత్యత్వము గలవారును, అంతము లేనట్టియు అపారమైన శక్తి, జ్ఞానము, మరియు మంచితనము ఆయన ఒకే సృష్టికర్తయు, దృశ్యమైనవియు, అదృశ్యమైనవియునైన సకల విషయములను భద్రపరుచు ఒక ఒక సంరక్షకుడుగా ఉన్నాడు. ఈ సందర్భలో[4] సంఘ పితరులు ఉపయోగించిన “వ్యక్తి” అను పదమును మరియొకరికి సంబంధించిన, లేక మరియొకరి భాగమైన గుణము అని పరిగణించక, దానంతట అదే స్వయుంభువముగా ఉండునది అని గ్రహించవలెను.[4]

కాబట్టి, యీ విశ్వాస నిబంధనకు వ్యతిరేకముగా నున్న అన్ని విమతములును త్రోసివేయబడెను. ఆవి మతములలో ఒకరు సద్దేవుడు, మరియొకరు దుర్దేవుడు అను యిద్దరు దేవుండ్లున్నారని చెప్పు మానిఖినులును5, వాటంటీనీయుల విమతమును[6], ఏరియనులు విమతమును[7], యూనోమియనుల విమతమును[8], మొహమ్మదీయులు అనువారి విమతములను[9], అట్టి తదితర విమతములు నన్నింటిని నిరాకరించుచున్నాము; వారితోపాటు ప్రాచీన, నవీన సమోటనీయుల విమతమును, అనగా, దేవునిలో ఒకే ఒక వ్యక్తి ఉన్నాడు, తక్కిన యిద్దరు, అనగా, వాక్కు, పరిశుద్ధాత్మ అనువారు అనివార్యముగా వేరువేరు వ్యక్తులుగాక, వాక్కు శరీర సంబంధమైన వాక్కు, లేక స్వరము అనియు, పరిశుద్ధాత్మ సృష్టములలో కలుగజేయు చలము అనియు, వారి కృత్రిమ వాదమును దృఢముగా సమర్ధించువారు సమోసటనీయులు.

2. కొన్ని నిబంధనల శీర్షిక నామములు స్క్రైర్ బ్రాకెట్టులలో () వ్రాయబడినవి. అవి 1533 సంవత్సరములోను, ఆ తరువాత ప్రవేశపెట్టబడినవి.
3. నికేయ విశ్వాస ప్రమాణము.
4. ఆది సంఘములో గ్రీకు బాషాపదమైన 'hypostasia', లేక, లాటిన్ భాషాపదమైన 'persona' అను పదములను అప్పటికి ప్రబలుచున్న రూపభేదవాదము (Modalism) అను విమతమును నిరాకరించి త్రోసిపుచ్చుటకు గాను ప్రయోగించిరి. ఈ విమతము తండ్రి, కమార, పరిశుద్ధాత్మయను వారు ఒకే దేవునియొక్క మూడు వివిధములైన 'modes' లేక ప్రత్యక్షీకరణములు లేక భేద రూపములు

అని బోధించెను అని బోధించెను.

5. ఇది మూడవ శతాబ్దములో, 'మణి' అను పేరు గలిగినవానిచే స్థాపించబడెను; కనుకనే, యీ విమతము అతని పేరుతోనే పిలువబడుచుండెను. ఇందు పర్షియా దేశపు ద్వైత సిద్ధాంతమును, క్రైస్తవ బోధలు, మరియు, తదితర బోధలతో మిళితము చేసి బోధించిరి. మధ్య యుగముల చివరి భాగములో 'ఆల్బి జెన్సీయులు' అనువారు కూడ యిట్టి తప్పు సిద్ధాంతమును బోధించిరి.
6. వీరు రెండవ శతాబ్దములోని గ్నోస్టిక విమతస్తులు, దీని స్థాపకుడు వాలంటైనస్ అనువాడు. అతని యనుచరులు వాంటినీయులు అని పిలువబడిరి.
7. వీరు ఏరియు బోధలననుసరించినవారు. ఈ విమతము 325లో నికేయు కౌన్సిలక్షలో ఖండించబడెను. ఇందు, కుమారుడు సృష్టించబడెననియు, తండ్రికంటే భిన్నమైన మూలాదార పదార్థము, లేక, సత్త్వము గలవాడనియుబోధించిరి.
8. వీరు యూనోమియస్ అనువాని అనుచరలు. నాలుగవ శతాబ్దంత మందుగల ఏరియు విరుత తీవ్రవాదులు.
9. మొహమ్మదీయుల మతము త్రిత్వసిద్ధాంత ప్రతికూలమైన విమతము అని సంస్కరణ కర్తలు వారిని గురించి తరుచుగ చెప్పుచుండిరి.

## నిబంధన - II (జన్మపాపము)

ఆదాము పతనము దగ్గరనుండి సృష్టి జీవిత[1] సరణిలో, సర్వమానవులు పాపములో గర్భమున ధరింపబడి పాపములోనే పుట్టుచున్నారని మా సంఘములు కూడ బోధించుచున్నవి. అనగా, మానవులందరు వారి తల్లి గర్భము నుండియే దుష్టత్వమును, దుష్టమైన మోహపు తలంపులతో నిండియుండి సహజముగానే దేవుని యెడల నిజమైన భయము, నిజమైన విశ్వాసము కలిగియుండలేక పోవుచున్నారు. అదియుగాక, యిట్టి[2] స్వభావసిద్ధమైన వ్యాధి, మరియు వారసత్వముగా సంక్రమించెడి పాపము[2] వాస్తవమైన పాపమైయుండి అది పరిశుద్ధాత్మ ద్వారాను, మరియు బాప్తిస్మము ద్వారాను తిరిగి జన్మించని వారిని దేవుని నిత్య ఉగ్రతకు ఖండించుచున్నది.

ఈ సందర్భముగా, పెలేగీయనులను[3], వారితో3పాటు జన్మపాపమును పాపముగా పరిగణించుటకు నిరాకరించు వారిని త్రోసిపుచ్చుచున్నాము, ఎందుకనగా, మానవుడు స్వాభావికముగా తన స్వశక్తి వలననే నీతిమంతుడగుచున్నాడు అని వారు అనుచున్నారు గనుక అందును బట్టి వారు క్రీస్తు శ్రమ మరణములను నిరర్థకము చేయుచున్నారు.

1. మూడవ శతాబ్దములో సామొసోటవాడైన పౌలు యేసు మానవుడు, ఆయన ప్రత్యేకముగా ఆత్మతో నింపబడెనని బోధించెను. 'నవసామొసొటనీయులు' పదహారవ శతాబ్దములో తలయెత్తిన ప్రతికూల త్రిత్వ సిద్ధాంత ఆధ్యాత్మిక బోధకులు. వీరు జాన్ కేంపేనస్ మరియుహన్స్‌డెన్‌కేల వంటివారు.
2. ఇక పారంపర్యముగా ప్రయోగించబడుచున్న 'Erbsiinde' అను పదము వాడిరి.
3. వీరు పెలేగియు అనుచరులు, వీరు 5వ శతాబ్ది ప్రారంభములో నున్నవారు. వీరు మానవుడు స్వభావ సిద్ధముగా పాపికాదు, దేవుని కృపా సహాయముతో తన స్వంత చిత్తము చొప్పున రక్షింపబగలడు



అని బోధించిరి. అర్‌రిఖ్ జ్వింగ్లి, తదితర 'స్కాలస్టిక్' వేదాంత పండితులు పెల్‌గియు సిద్ధాంతములు బోధించుచున్నారని సంస్కరణలు వారికి ఆరోపించిరి.

## నిబంధన - III (దేవుని కుమారుడు)

కుమారుడైన దేవుడు మానవుడై కన్య మరియకు పుట్టి, మరియు రెండు స్వభావములు, దైవ స్వభావము మానవ స్వభావము, ఒక్క క్రీస్తులోనే ఉండ[2]గలిగినట్లు, వేరు చేయుటకు వీలుకానట్లుగా ఒక వ్యక్తిలోనే ఏకీభవించిన నిజమైన దేవుడు, మరియు నిజమైన మానవుడు, యీయనే వాస్తవముగా పుట్టి[3], శ్రమనొంది, సిలువ వేయబడి, చనిపోయి, సమాధి చేయబడి, జన్మ పాపమునకు మాత్రమే గాక, యితర పాపములకు సహ దేవుని ఉగ్రతకు పరిహారార్థ బలియైనాడు అని మాలో కూడ బోధింపబడెను. ఆ క్రీస్తే అదృశ్య లోకములోనికి దిగి[4], మూడవ దినమున వాస్తవముగా తిరిగిలేచి, పరలోకమునకెక్కి, దేవుని కుడి పార్శ్వమున కూర్చొని, ఆయ నిరంతరము పరిపాలించుచు, సార్వభౌమాధిపత్యము జీవరాసులందరిపై ఆధిపత్యము కలిగి, పరి[5]శుద్ధాత్మ ద్వారా పవిత్రపరచి, శుద్ధిచేసి, బలపరచి, ఆయనను నమ్ము వారందరిని ఆదరించి, వారికి జీవము, ప్రతికృపావరము, ఆశీర్వాదము అనుగ్రహించి, సాతానుపైన పాపమునకు ప్రతిఘాతకముగా వారిని సంరక్షించి కాపాడును. అపొస్తులుల విశ్వాస ప్రమాణములో చెప్పబడినట్లుగా, బ్రతికియున్నవారిని చనిపోయినవారిని విమర్శించుటకు బహిరంగముగ ఆ ప్రభు క్రీస్తే తిరిగి వచ్చును.

## నిబంధన - IV (నీతిమంతునిగా తీర్పుట)

మన స్వంత పుణ్యము, మన స్వంతక్రియలు[1], లేక, మన స్వంత పాప పరిహార్థముల వలనమనము పాప క్షమాపణ పొందలేము, మరియు దేవుని యెదుట నీతిమత్త్వమును పొందలేము, కాని, క్రీస్తు మన కొరకు శ్రమనొందెను[2], మరియు ఆయన నిమిత్తము మన పావము క్షమించబడెను, మరియు నీతిమత్త్వము, మరియు నిత్యజీవము, మనకనుగ్రహించబడెనని మనము నమ్మినప్పుడు, క్రీస్తువలన, క్రీస్తు నిమిత్తము, విశ్వాసము ద్వారా మనము పాపక్షమాపణ పొందుదుము, మరియు దేవుని యెదుట నీతిమంతులమగుదుము అని మాలో కూడ బోధించబడెను, ఎందుకనగా[3], పౌలు రోమా 3:21-26లోను, మరియు రోమా 4:6లోను చెప్పుచున్నట్లుగా, యీ విశ్వాసమును దేవుడు నీతిగావించును, మరియు నీతిగా పరిగణించును.

## నిబంధన - V సువార్త, పరిచర్యాధికారము, సంస్కారముల పరిచర్య)[4]

ఇట్టి విశ్వాసమును పొందుటకే దేవుడు పరిచర్య అనుగ్రహ వేగమును స్థాపించెను.

అనగా, సువార్తను, సంస్కారములను ఆయత్తము చేసెను. ఈ కృపావాహనముల[2] ద్వారా ఆయన పరిశుద్ధాత్మ ననుగ్రహించును; సువార్త వినువారిలో ఆయనకు యిష్టమైన చోటను, ఆయన క్రిష్టమైన సమయములోను విశ్వాసము కలుగజేయును. మనము దీనిని నమ్మినప్పుడు, మన యోగ్యత వలన కాదుగాని[3], క్రీస్తు పుణ్యమును బట్టియే కృపగల దేవుడు మనకు ఉన్నాడని మనకు సవార్త బోధించుచున్నది.

బాహ్యముగా నియ్యబడిన సువార్త వాక్యము[4] ద్వారా గాకనే, మన స్వంత సిద్ధపాటు, ఊహలు, క్రియల వలననే పరిశుద్ధాత్మ మనకు వచ్చును అని బోధించు ఆనాబాప్టిస్టులను, అట్టి తదితరులను[5] ఖండించుచున్నాము.

4. ఈ శీర్షికను సంస్కరణ కర్తలు, అభిషిక్తుల పరముగా ఆలోచించలేదని గమనించకపోయిన యెడల, యీ శీర్షిక తప్పు అభిప్రాయమును కలిగించును. ఈ శీర్షికలోని పద ప్రయోగమే దీనిని విపులపరచును, విశదీకరించుము.

5. ఉదాహరణము, పదునారవ శతాబ్దములో సెబాస్టియన్ ఫ్రాంక్ మరియు బాస్సర్ స్కెంక్‌ఫెల్డ్ అనువారలు ఎట్టి బాహ్య ఆధారము లేకయే ఆత్మ మానవులకు వచ్చును అని బోధించిరి.

## నిబంధన - VI (నూతన విధేయత)

అట్టి విశ్వాసము సత్ఫలములను, మరియు సత్క్రియలను ఉత్పత్తి చేయవలెను, మరియు దేవుని ఆజ్ఞాపించినట్లుగా[6], అట్టి సత్క్రియలనన్నింటిని మనము చేయలెను, కాని వీటిని మనము దేవుని నిమిత్తమే చేయవలెనుగాని, వీనిని బట్టియే దేవుని దయను పొందుదుము అనినట్లుగా గాన వానిపైననే మన ప్రగాఢ విశ్వాసము, నమ్మకము ఉంచరాదని మాలో కూడ బోధింపబడుచున్నవి. ఎందుకనగా, క్రీస్తులో విశ్వాసముంచుట ద్వారా, పాపక్షమాపణ, నీతిమత్తవము పొందుచున్నాము. ఎట్లనగా, క్రీస్తే చెప్పుచున్నట్లుగ, "అటువలె మీరును మీకు ఆజ్ఞాపింపబడినవన్నియు చేసిన తరువాత – మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసిన వాటినే చేసియున్నామని చెప్పుడనెను" (లూకా 17:10). సంఘపితరులు[3] కూడ అదే విధముగా బోధించుచున్నారు. ఎట్లనగా, "ఎవరైతే క్రీస్తునందు విశ్వాసముంచుదురో వారే రక్షింపబడుదురని దేవునిచే నిర్దేశించబడెను. అతనికి పాప క్షమాపణ కలుగును, యిది సత్క్రియల వలన కాదుగాని, విద్వాసము వలననే, మరి యేవిధమైన పుణ్యము వలన కాదు" మరి యేవిధమైన పుణ్యము వలన కాదు" అని ఆంబ్రోసు[7] చెప్పుచున్నాడు.

6. ఇది దేవుడు ఆజ్ఞాపింపని అనవసరమైన యితర కార్యములను ప్రతిగాతకముగా – యివిప క్రింది పుటలలో నిబంధన 20:3; మరియు, నిబందన 26:2లో చెప్పబడినవి.

7. Ambrosiaster:The first Epistle to the borinthisaus, 1:4.



## నిబంధన - VII (క్రైస్తవ సంఘము (చర్చ్)

ఒకే ఒక పరిశుద్ధ క్రైస్తవ సంఘము ఉన్నదనియు, అది[1] నిత్యము నిలుచుననియు మాలో కూడ బోధింపబడుచున్నది. ఇది అఖిల విశ్వాసుల సభ, ఎవరిలో సువార్త పరిశుద్ధముగా ప్రకటింపబవలెను, పరిశుద్ధ సంస్కారములు సువార్తననుసరించి ఆచరించబడవలెను. ఎందుకనగా, క్రైస్తవ సంఘము[2] యొక్క నిజమైన ఐ్యత, ఏకత కొరకు సువార్తను పరిశుద్ధముగా అర్థము చేసికొని ఆ ప్రకారముగా బోధించుటయు, దేవుని వాక్యానుసారముగా సంస్కారములు ఆచరించుటయు ముఖ్యముగా చాలును అవసరము. మానవులచే కల్పించబడిన ఆచారములను అన్ని స్థలములలో ఒకే రీతిగా ఆచరించవలెననెడి నియమము క్రైస్తవ సంఘము యొక్క నిజమైన ఐక్యతకు అవసరం లేదు. అది పౌలు ఎఫెసి. 4:4 5లో చెప్పినట్లుగా[4] నున్నది. "శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ గలవారై యుండుటకు పిలవబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మము ఒక్కటే".

## నిబంధన - VIII (క్రైస్తవ సంఘమేమై యున్నది)

మరియు, క్రైస్తవ సంఘము, యుక్తముగాను, ఆమూలముగాను చెప్పవలెనంటే, సర్వ విశ్వాసులు, పరిశుద్ధుల సభ అని చెప్పుటకంటె వేరేమియు కాకపోయినను, యీ జీవితములో దేవుని ప్రజలతోపాటు నకిలీ క్రైస్తవులు, వేషధారులు, బహిరంగముగా పాప జీవితములో జీవిచువారు కూడ ఉందురు గనుక, అపవిత్రులైన గురువులు ఆచరించినను సంస్కారములు ఫలసాధకములే, ఎందుకనగా, "శాస్త్రులును పరిశయ్యులును మోషే పీటమందు కూర్చుందువారు" (మత్తయి 23:2) అని క్రీస్తే సూచించెను.

అందునుబట్టి, దోనటిస్థులను[8], ఆవిధముగా[3] ప్రతికూల భావములు కలిగిన వారందరును ఖండించబడిరి.

8. హింసల కాములో మతభ్రష్టులైన వారి పరిచర్యా ఆధికృతలను నాలుగవ శతాబ్దములోని తీవ్రవాదులు నిరాకరించిరి.

## నిబంధన - IX (బాప్తిస్మము)

బాప్తిస్మము అవసరమనియు, దాని ద్వారా కృప[1] అనుగ్రహింపబడుననియు, మాలో కూడ బోధింపబడెను. చిన్నబిడ్డలు సమా బాప్తిస్మము పొందవలెను, ఎందుకనగా, బాప్తిస్మము[2]లో వారు దేవునికి సమర్పించబడి, దేవునిచే అంగీకరింపబడుదురు.

చిన్న పిల్లల బాప్తిస్మము సరికాదని బోధించు[3] ఆ బాప్టిస్టులు యిందనుబట్టి తిరస్కరించబడుచున్నారు.

## నిబంధన - X (ప్రభుని పరిశుద్ధ రాత్రి భోజనము)

క్రీస్తు నిజమైన శరీరమును మరియు క్రీస్తు నిజమైన రక్తమును[1] మన ప్రభుని రాత్రి భోజనములో రొట్టె ద్రాక్షారసములందు వాస్తవముగా ఉన్నవి. అవి ఆవిధముగా పంచిపెట్టబడుచున్నవి. అట్లు, మనము వానిని పొందుచున్నామని మాలో బోధించబడెను. కనుక, దీనికి వ్యతిరేకముగా చెప్పు సిద్ధాంతము త్రోసివేయుచున్నాము.[2]

## నిబంధన - XI (పాపములు ఒప్పుకొనుట)

వ్యక్తిగతముగాను, ప్రత్యేకముగాను ప్రకటించు[1] పాపపరిహార ప్రకటనము అనుసరణలో నుంచవారెనుగాని, దానిని నిరుపయోగములోనికి పోనియ్యకూడదని మాలో బోధించబడెను. అయినను[2], పాపములు ఒప్పుకొనుటలో అపరాధములనన్నిటిని, పాపములనన్నింటిని పేర్కొన నక్కరలేదు[9], ఎందుకనగా, యిది చేయుట అసాధ్యము. "తన పొరపాటులు కనుగొనగల వాడెవడు?" (దా.కీ. 19:12).

9. Fourth Lateran Council (1215) వలన యిది నిర్బంధముగా ఆదేశింపబడెను. Cap.21.

## నిబంధన - XII (పశ్చాత్తాపము)

బాప్తిస్మము పొందిన తరువాత పాపము చేసినవారు[1] ఎప్పుడు పశ్చాత్తాపపడితే అప్పుడు క్షమాపణ పొందుదురనియు, అట్టి వారికి క్రైస్తవ సంఘము పాప విముక్తి ప్రకటన నిరాకరించ2రాదనియు మాలో బోధింపబడెను. వాస్తవానికై నిజ పశ్చాత్తాపము, అనగా పాపము చేసినందువలన మనస్తాపము, దుఃఖము, భయము, అనుతాపము కలిగి, అదే సమయములో సువార్తను[5], పాపక్షమాపణను నమ్మి (అనగా పాపము క్షమింపబడి, క్రీస్తు ద్వారా కృప అనుగ్రహించబడెను అని నమ్మి), యిట్టి విశ్వాసము హృదయమును శాంతిపరచి మరల నెమ్మదిగా జీవింప చేయుటకంటే వేరేమియు లేదు[1]. దీని ప్రతిఫలముగా, జీవి[6]తమును చక్కబరచుకొని, పాపమును త్యజింపవలెను, ఎందుకనగా, యోహాను చెప్పుచున్నట్లుగ యివియే పశ్చాత్తాపము యొక్క ప్రతి ఫలములు : "మారు మనసుకు తగిన ఫలము ఫలించుడి" (మత్తయి 3:8).



దేవుని పరిశుద్ధులుగా చెప్పబడినవారు మరల పాపములో పడజాలరు అని బోధించువారు[2], యీ సందర్భముగా నిరాకరించబడిరి.

మరియొక విధముగా, బాప్తిస్మము పొందిన తరువాత పాపము9 చేసిన వారికి నొవేషయనులు[3] పాపపరిహార్ద ప్రకటనను నిరాకరించిరి గనుక, యీ నొవేషియనులు కూడ ఖండించబడిరి.

మానవుడు చేయు పరిహార్ధ పనుల ద్వారానేగాని, పాప క్షమాపణ పొందును, విశ్వాసము ద్వారా కాదు అని బోధించువారు కూడ నిరాకరించబడిరి.

1. రోమా సంఘము బోధించు పశ్చాత్తాప సంస్కారమునకు (అనగా, మనస్తాపము, అనుతాపము, పాపములను ఒప్పుకొనుట, పాప విముక్తి ప్రకటన, పరిహారము) వ్యతిరేకముగా, ల్యాటిన్ భాషలోని మూలపాటము తీవ్ర బేధమును సూచించుచున్నది.
2. ఉదాహరణముగా, హాన్స్ డాంక్ అట్టి బోధలనే బోధించెను.
3. భయంకరమైనట్టియు, ఉపేక్షింపరానట్టియు పాపములు చేసినవారు పశ్చాత్తాపపడినను వారిని మరల సంఘములోనికి చేర్చుకొనుటకు మూడవ శతాబ్దములో రోమాలోనున్న తీవ్రవాదులు నిరాకరించిరి.
4. ఈ సమయమున లూథరనులలో అనేకములైన పరిశుద్ధుల పండుగ దినములు రద్దు చేయబడెను. కాని, అపొస్తలుల పండుగ దినములు అధికభాగము, తరువాత వచ్చు ఆదివారములకు మార్చబడెను. కాని, సంఘ సంవత్సరమునకు సంబంధించిన పండుగలనేకములు ఆచరణలో ఉంచబడెను.
5. Ex opere operato, (L=by virtue of a work done = చేసిన పనికి ఫలితముగాను) అను సూత్రము పదమూడవ శతాబ్దము నుండి అమలులోనున్నది. (సమర్ధనము, (Iv, 63, and Note దీని వివరణకై చూడుము).
6. ఈ బ్రాకెట్లలో నున్న విషయము 'editio princeeps' అని నామకా పిలువబడిన దానిలో తరువాతి కాలములో చేర్చబడెను.
7. రోమా సంఘములో ఉపవాస నియమములతో నాచరించవలెననెడి శుక్రవారములు, ఉపవాసముతో దైవ ప్రార్ధనతో గడుపు దినములు, లెంటు కాలములోని దినములు మొదలగునవి.
8. తన బాప్టిస్టులలోనే రాష్ట్రము, వివాహము, ఆర్ధిక జీవితములను గురించిన వైఖరులలో వివిధ వ్యక్తులు వివిధ రీతులుగా భిన్నాభిప్రాయములతో నుండిరి, గాని పైన జెప్పబడినట్లుగా యీ విషయములను కొందరు వ్యతిరేకత చూపించిరి.
9. ఇక్కడ చెప్పబడిన క్రైస్తవ పరిపూర్ణత క్రైస్తవ సన్యాసుల ఆశ్రమ జీవిత సిద్ధాంతములలో నిమిడ్చబడియున్నది. దీనినే ('పరిపూర్ణత జీవితధోరణి') అని వారు పిలుచుచున్నారు. దీనిని ఆన బాపిస్టులలో కొందరు పూర్తిగా అంగీకరించిరి. క్రింది పుటలలో Art.XXVII కూడా చూడుము.

## నిబంధన - XIII సంస్కారముల ప్రయోజనము

ప్రజలు క్రైస్తవులని ఆచారముల ద్వారా గుర్తింపబడుటకే సంస్కారములు సూచనగా

నుండుటకు స్థాపించబడుటకు మాత్రమే కాదుగాని, మనలో విశ్వాసము కలిగించి దానిని బలపరచుటకును, మానవుల యెడల దేవుని చిత్తమును బయలుపరచుటకై దేవుని చిహ్నములుగాను, సాదృశ్యములుగాను సంస్కారములు స్థాపించబడెనని మాలో బోధించబడెను. ఇందులకై, వానిని పుచ్చుకొనుటలో విశ్వాసము అవసరము; వానిని విశ్వాసముతో పుచ్చుకొనిప్పుడే అవి క్రమముగా ఉపయోగించినట్లుగా అంగీకరించవలెను, మన విశ్వాసము బలపర్చబడుటకు కూడ వానిని ఆచరించవలెను.

## నిబంధన - XIV (క్రైస్తవ సంఘములో క్రమము)

క్రమమైన పిలుపు లేనిదే, ఎవ్వరైనను దేవాలయములో బహిరంగముగా బోధించుటగాని, ప్రసంగము చేయుటగాని, సంస్కారములు ఆచరించుటలకుగాని వీలులేదు అని మాలో బోధించబడెను.

## నిబంధన - XV (క్రైస్తవ సంఘము వ్యవహరించు రీతి)

మానవులచే స్థాపించబడి క్రైస్తవ సంఘములో వ్యవహరించుచున్న వాడుకలను గురించి మాలో యీ విధముగ బోధించబడెను – పా భూయిష్టమైనవి కాకుండ సంఘములో శాంతి సమాధానములు, క్రమపద్ధతి నెలకొల్పుటకు సహాయపడు వాటిని పాటించి ఆమలుజరుప వచ్చును. వానిలో పరిశుద్ధ దినములు, పండుగలు[4] మొ॥నవి ఉండవచ్చును. కాని యివి రక్షణకు అవసరమని మనస్సాక్షిని బ్యాదపరచకుండునట్లు, యీ ఆచరణలకు కొన్ని ఆదేశములు కూడ మేము జతపర్చితిమి. అయినను, దేవునిని శాంతింపజేసి[3] ఆయన కృపను సంపాదించుటకై మానవుడు స్థాపించిన నియామకములు, పారంపర్యాచారములన్నియు సువార్తకు విరుద్ధముగా నున్నవనియు, క్రీస్తునందుంచవలసిన విశ్వాసమును గురించిన బోధకును వ్యతిరేకముగా నున్నదనియు బోధించబడెను. అందునుబట్టియే, దేవుని కృపను సంపాదించుటకును, పాప పరిహారము చేయుటకును అవి సన్యాసుల మఠములలో చేయు ప్రతిజ్ఞలు, ఆహారమును గూర్చిన విభజనలు దినములను గురించిన వివిధ వ్యత్యాసములతో కూడిన పారంపర్యములు నిష్ప్రయోజనములు, సువార్త బోధకు విరుద్ధములు.

(వెలుపల చేయు కార్యములే సంస్కారముల ఉపయోగమునుగాని, పాపములు క్షమించబడుట విశ్వాసము వలన కాదు అని బోధించు వారిని[5] మా సంఘములు ఖండించినవి)[6]

## నిబంధన - XVI (పౌర సంబంధమైన ప్రభుత్వము)

సన్మార్గము నెలకొల్పబడుగలందులకు ప్రపంచములోనున్న ప్రభుత్వములన్నియు, స్థాపించబడిన ధర్మచట్టములన్నియు దేవునిచే ఆదేశించబడెను మరియు క్రైస్తవులు[2], పాపములో



పడకుండ, పౌర ఉద్యోగ బాధ్యతలు వహించవచ్చును. లేక ప్రిన్సులుగాను, న్యాయాధిపతులుగాను సేవ చేయవచ్చును. అమలులోనున్న ధర్మచట్టము ననుసరించి తీర్మానములు చెప్పవచ్చును, న్యాయదండనలు విధించవచ్చును, దుష్కార్యములు చేయువారిని కట్టిపట్టి శిక్షించవచ్చును, ధర్మసమ్మతమైన యుద్ధములలో పాల్గొనవచ్చును. సైనికులుగా సేవ చేయవచ్చును, ఆస్థిని సంపాదించుకొనవచ్చును, క్రయ విక్రయములు చేయవచ్చును, వివాహము చేసికొనవచ్చును మొ॥నవి అని మాలో బోధించబడెను.

ఈ రీతిగా పైన చెప్పబడిన యీ విషయములు[3] క్రైస్తవ లక్షణములు కాదని ఆనా బాప్టిస్టులు బోధించుచున్నారు గనుక వారు ఖండించబడిరి[8].

మరియు క్రైస్తవ పరిపూర్ణత కావలెనంటే, కుటుంబమును, గృహమును, భార్యాబిడ్డలను, పైనుదహరించబడిన వివిధ కార్యభారములన్నియు త్యజించవలెనని బోధించువారు కూడ ఖండించబడిరి[9]. వాస్తవముగ, నిజమైన పరిపూర్ణ జీవితము దేవుని యందుండవలసిన సరియైనట్టియు, అమూల్యమైనట్టియు భయములోను, నిజమైన విశ్వాసములోను నిమిడియున్నది, ఎందుకనగా, సువార్త బాహ్యసంబంధమైన ఐహిక తాత్కాలిక జీవిత విధానమును గాక, ఆంతరంగిక నిత్యజీవిత విధానమును గురించియు, హృదయము యొక్క నైతిక జీవితమును గురించియు బోధించును. పౌర గవర్నమెంటు[5] అధికారమును, నాగరిక ప్రభుత్వమును, వివాహమును సువార్త ఎంత మాత్రము వాని స్థానముల నుండి కూలద్రోయదు గాని యివన్నియు దైవనియమాలు1గా ఎంచి ప్రతివారు వానివాని పిలుపును బట్టియు జీవితములో తన స్థాయినిబట్టియు నిజమైన క్రైస్తవ ప్రేమను, వాస్తవిక సత్క్రియలను బయలుపరచుచుండవలెను. అందునుబట్టియే, నాగరిక ప్రభుత్వమునకు లోబడి[6] దాని ఆజ్ఞలకు చట్టములకు కట్టుబడి పాపమలినము అంటకుండ జీవించుటకు క్రైస్తవులు బద్ధులైయున్నారు. కాని, పరిపాలకుల అధికారమునకు లోబడితిరి. అది[7] పాప భూయిష్టమైనదైన యెడల, మనము మానవులకంటె లోబడి యుండవలెను (అపో.కార్య. 5:29).

1. ఉదాహరణముగా, Hans Denck మరియు Melchior Rinck అనువారలు యీ విధముగా బోధించిరి.
2. Wahrhaftige Gottesordnung.
3. Worms లోని కొందరు యూదుల వలనను, Hans Hut వలనను ప్రేరేపింపబడి వెయ్యేండ్ల పరిపాల 1530 ఈస్టరు సమయములో ప్రవేశపెట్టబడునని Melochior Rinck ప్రవచించెను.
4. ఆగస్టీను వ్రాసిన గ్రంథముల ప్రాచీన సముదాయములలో Hypomnesticon Contra Pelagianos et boelestinianos, III, 4, 5ల గ్రంథ కర్తృత్వము ఆగస్టీనుకే ఆరోపించబడెను.

## నిబంధన - XIVII (తీర్పు తీర్చుటకు క్రీస్తు తిరిగి వచ్చును)

ప్రభు యేసుక్రీస్తు అంత్యదినమున తీర్పు తీర్చుటకు[1] తిరిగి వచ్చును మరియు చనిపోయిన వారినందరిని లేపి, విశ్వసించిన వారికిని, ఏర్పరచబడిన వారికిని నిత్య[2] జీవమును, నిత్యానందమును యిచ్చి, నిర్దేవులకును, దుష్టునికిని3 నరకమును, నిత్యశిక్షను విధించునని మాలో కూడా బోధింపబడుచుండెను.

కాబట్టి సాతానుడును పై విదముగా ఖండించ[4]బడిన వారును నిత్యబాధ, నిత్యక్లేశము అనుభవించరు అని బోధించు ఆనబాప్టిస్టులు త్రోసివేయబడిరి[2].

అంతేగాక, మృతుల పునరుత్థానముకంటె[5] ముందుగా పరిశుద్ధులు, దైవభక్తి గలవారు యిహలోక రాజ్యమును పొంది, నిర్దేవులైన వారినందరిని సర్వనాశనము చేయుదురు అని చెప్పు యూదుల బాధలు – వారు యిప్పటికిని మనలో నున్నారు – కూడ త్రోసివేయబడిరి[3].

## నిబంధన - XVIII చిత్త స్వేచ్ఛ

మానవుడు హేతుబద్ధముగా కొన్ని విషయము[1]లను నిర్ణయించుకొని బాహ్య జీవితములో గౌరవముగా జీవింపగలందులకు అతడు కొంత చిత్తస్వేచ్ఛ కలిగియున్నాడని మాలో కూడ బోధింపబడుచున్నది. కాని పరిశుద్ధాత్మ యొక్క[2] కృపతో, సహాయముతో, సీజనాత్మకత నడిపింపుతో నిమిత్తము లేకుండగనే తనంతగ తానే దేవునికి అంగీకార యోగ్యునిగా చేసికొనుటకు మానవుడు శక్తిమంతుడు కాదు, అనగా, దేవునికి భయపడుటకుగాని, తన పూర్ణ హృదయముతో దేవుని నాశ్రయించుటకుగాని, సహజముగా తన హృదయములో ఉద్భవించు కామోద్రేకమును బహిష్కరించుటకుగాని శక్తి గలిగి ఉండదు. ఇది దేవుని వాక్యము[3]చే అనుగ్రహింపబడినది పరిశుద్ధాత్మ ద్వారా నిర్వరిత&ంచబడును, ఎందుకనగా, పౌలు 1 కొరిం. 2:14లో "ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు" అని చెప్పిన దానిని బట్టి యిది జరుగును.

ఇది క్రొత్త బోధకాదని నిరూపించుట[4]గాను, ఆగస్టీను వ్రాసిన Hypognosticon అను గ్రంథములోని మూడవ భాగములో ఈ చిత్తస్వేచ్ఛను గురించి చెప్పిన మాటలను మరల ఎత్తి చెప్పుచున్నాము. "మానవులందరికి చిత్తస్వేచ్ఛ ఉన్నదని మేము అంగీకరించుచున్నాము. ఎందుకనగా, అందరికి సహజమైనట్టియు స్వభావికమైనట్టియు అవగాహనము, హేతుబద్ధమైన ఆలోచనాశక్తి ఉన్నవి. అయినను దేవుని సంబంధమైన విషయములలో వ్యవహరించుటకు అవి వారిని శక్తిమంతులనుగా చేయజాలవు (అనగా, వారి పూర్ణ హృదయములతో దేవునిని ప్రేమించుట, ఆయన యెడల భయము కలిగియుండుట), ఎందుకనగా, యీ జీవితమునకు సంబంధించిన బాహ్యజీవిత కార్యములలోనే మంచి చెడ్డలను నిర్ణయించుకొను స్వాతంత్ర్యము



వారికున్నది. మంచివి అనగా, స్వభావ సిద్ధముగా వారు చేయుగలిగినవి. పొలములలో పనిచేయవచ్చునా, లేదా, తినవచ్చునా, లేదా, లేక త్రాగవచ్చునా, లేదా ఒక స్నేహితుని దర్శించవచ్చునా, లేదా బట్టలు ధరించవచ్చునా, లేదా, ఒక యిల్లు నిర్మించవచ్చునా, లేదా భార్యను చేసికొనవచ్చునా, లేదా ఒక వ్యాపారములో దిగవచ్చునా, లేదా లేక ఏదైనను మంచిదా, లేదా లేక లాభదాయకమా లేదా అనునవి. వీనిలో ఏది[6] కూడ దేవుడు లేకుండ ఉండవు, లేక దేవుడు లేకుండ ఉండలేవు. దేవునిలో ఉండకుండ ఉండలేవు, కాని అన్నియు ఆయననుండి కలిగినవి, ఆయన ద్వారాను కలిగినవి. అంతేగాక మానవుడు తన స్వంత యిష్టము ప్రకారము దుష్టకార్యములు చేపట్టవచ్చును, అనగా ఒక విగ్రహమును ఎప్పుడు పూజీవించవలెనో లేక ఎప్పుడు ఖూనీ చేయవలెనో మొదలగునవి."[5]

5. ఆదిలో ఉన్న భిన్న భాషాంతరీకరణములు యీ దిగువ విషయమును యిక్కడ కలిపిరి. కృప, పరిశుద్ధాత్మ లేకుండగనే దేవుని ఆజ్ఞలను మనము ఆచరణలో పెట్టగలము అని చెప్పువారిని మేమిక్కడ త్రోసిపుచ్చుచున్నాము. ఎందుకనగా, ఆజ్ఞలో ఆదేశించినట్లే, స్వాభావికముగానే బాహ్యజీవిత సంబంధమైన కార్యములు చేయుటకు మనము శక్తి గలిగియున్నప్పటికిని, యీ యాజ్ఞలు విధాయకముగా నిర్దేశించు పనులను, అనగా, దేవునికి నిజముగా భయపడుట, ప్రేమించుట, నమ్మియుండుట మొదలగునవి వానిని మన హృదయములలో నిర్వర్తించుటకు మనము శక్తినిలేనివారమై యున్నాము.
7. భక్తి కూటముల కొరకును, సత్క్రియలు చేయుటకును ఏర్పడిన అనభిషిక్తులు
8. The spirit and the letter, XIX, 34

## నిబంధన - XIX పాపమునకు కారణము

దేవుడే మానవ స్వభావమును సృష్టించి, దానినింకను నిలిపి ఉంచుచున్నప్పటికిని, దుర్మార్గు లందరిలోను, ధార్మిక విశ్వాసము నుండి, ధార్మిక విశ్వాసము నుండి తప్పుదారి పట్టించిన చిత్తమువలన దేవునిని ధిక్కరించు వారందరిలోను పాపము కలుగుట సంభవమయ్యెను అని మాలో బోధింపడెను. ఇది దుష్టుని యొక్కయు, నిర్దేవులందరి యొక్కయు స్వతంత్రముగా నిర్ణయిచుకొను యిష్టమైయున్నది. దేవుడట్టి వారిని దేవుడట్టి వారి నుండి ఆయన సహాయమును ఉపసంహరించిన వెంటనే, వారి చిత్తము దేవుని నుండి మరలి దుష్టునివైపు తిరుగును. అది క్రీస్తు యోహాను 8:44లో చెప్పినట్లుగానే ఉన్నది. "వాడు (దుష్టుడు) అబద్ధమాడునప్పుడు తన స్వబావము ననుసరించియే మాటలాడును"

## నిబంధన - XX విశ్వాసము మరియు సత్క్రియలు

సత్క్రియలు చేయకూడదని వానిని నిషేధించు[1]చున్నారని అన్యాయముగా మా గురువులు నిందింపబడుచున్నారు. కాని, పదియాజ్ఞలు, తదితర విషయములపై వారు[2] వ్రాసిన వ్యాఖ్యానములందు యీ సత్క్రియలను గురించిన సద్భావములు వ్రాసినట్లును, ఇందు క్రైస్తవ

మనుగడ, క్రైస్తవ కార్యకలాపములు, క్రైస్తవస్థితి, స్థానము తదనుగుణ్యముగా నుండవలెనని వారిచ్చిన ఉపదేశములు సత్క్రియలు చేయుటయందలి వారి వైఖరిని విపులముగా విశదపరచుచున్నవి. అట్టివాటన్నింటిని3 గురించి, క్రితములో అతి స్వల్పముగానే బోధింపబడెను, వీటికి బదులు అప్పటికాలపు ప్రసంగములన్నియు, జపమాలలు, పరిశుద్ధులను పూజించుట, సన్యాసత్వము, యాత్రలు, నిర్ణీతమైన ఉపవాసములు, పరిశుద్ధ దినములు, సహోదర సంఘములు మొదలగునవి పిల్ల తీరముగ నిరుపయోగ పనులను గురించియే ఎక్కువగా చెప్పబడెను. మా4 ప్రత్యర్థులు యిదివరలోవలె, యిప్పుడు అంత తీవ్రముగాను, ఉన్నతముగాను, యీ నిరుపయోగ క్రియలను మెచ్చుకొనుట లేదుగాని, యిదివరలో ఎన్నడును దానిని గురించి బోధించనివారు, యిప్పుడు విశ్వాసమును గురించి కూడ మాట్లాడు[5]టకు నేర్చుకొన్నారు. మన క్రియల మూలముననే మనము[6] దేవుని యెదుట నీగిమంతులమగుదుము అని యిప్పుడు వారెంత మాత్రమును బోధింపక, యిప్పుడు క్రీస్తునందలి విశ్వాసము, క్రియలు వలన మనము నీతిమంతులనుగా చేయుచున్నవారమగుదుము అని బోధించుచున్నారు. మనము మన సత్క్రియల మీదనే[7] ఆధారపడి యుండవలెననెడి బోధకంటె, యీ బోధ మనకు కొంత మనోశాంతి నివ్వవచ్చును.

ఎక్కడ ఒట్టినను సత్క్రియలను గురించియే తప్ప[8] "వేరోక దానిని గురించి బోధించుట లేదు గనుక, క్రైస్తవ జీవితములో ప్రధాన నిబంధనయైన విశ్వాసమును గురించిన బోధను పూర్తిగా విసర్జించినందున (దీనిని అందరును అంగీకరించి ఒప్పుకొనవలసినదే), మా ప్రజలు యీ దిగువ రీతిగా జ్ఞానబోధకమైన పాఠము నేర్పించబడిరి.

మన సత్క్రియలు మనలను దేవునితో సమాధానపరచజాలవు, లేక, మనకొరకైన కృపను సంపాదించలేని మేమీ బోధలను ప్రారంభింతుము. ఎందుకనగా, యిది విశ్వాసము వలననే సంభవించును, అనగా, తండ్రిని మనతో సమాధానపరచ గలిగిన మధ్యవర్తి ఆయనే గనుక, క్రీస్తునుబట్టి మప పాపములో క్షమింపబడినవని నమ్మినప్పుడే యిది నెరవేరును. ఇది తన సత్క్రియల వలన నిర్వర్తించగలనని ఎవరైనను అను[10]కొనినచో, లేక కృపను పొందగలనని యెంచిన యెడల, అతడు సువ్తాకు విరుద్ధముగా క్రీస్తును తృణీకరించి దేవుని యొద్దకు తన స్వంత మార్గమును అన్వేషించినట్లగును.

విశ్వాసమును గురించిన యీ బోధను పరి. పౌలు చాల విపులముగాను, నిర్దిష్టముగాను, తన పత్రికలలో పలుచోట్ల చర్చించెను. అందు ముఖ్యముగా ఎఫెసి. 2:8, 9, నిట్లు చూడనగును. "మీరు విశ్వసించినవారై కృపచేత రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయింపబడవీలు లేదు" మొదలగునవి.



ఇందు ఏవిధమైన నూతన వివరణను ప్రవేశపెట్టలేదు[12] అని అని చెప్పుటకు ఋజువుగా, యిద విషయమును ఆగస్టీను సమగ్రముగా చర్చించి బోధించి బోధించిన విషయమును తార్కికముగ సత్యమును నిరూపించుటకై యిందుదహరించబడెను. అదెట్లనగా, మనము కృపను పొంది క్రీస్తునందలి విశ్వాసము ద్వారానే దేవుని ఎదుట నీతిమంతులముగా తీర్చబడుదుము కాని సత్క్రియల వలనకాదు అని ఆగస్టీను చెప్పెను. ఆగస్టీను వ్రాసిన De spiritu et litera[8], ను గ్రంథమంతయు యీ సత్యమునే ఋజువు పరచుచున్నది.

విషయ పరిశీలన చేయనివారు యీ బోధను మిక్కిలి తిరస్కార భావముతో అలక్ష్యము చేయుచున్నప్పటికి, బలహీనమైనట్టియు, బహు కలత చెందినట్టియు మనస్సాక్షి గలవారు, అనుభవపూర్వకముగా నిది చాల సంతృప్తికరమైన, శ్రేయస్కరమైన విషయముగా కనుగొనుచున్నారు. క్రియల మూలముగా మనస్సాక్షి సుఖముగా నుండలేదు, సమాధానముగా కూడ నుండలేదు, కాని, అది విశ్వాస మూలముననే జరగును[16]. అనగా, పౌలు రోమా 5:1లో చెప్పుచున్నట్లుగా "కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియున్నాము. క్రీస్తునుబట్టి కృపగల దేవుని కలిగియున్నామని మనస్సాక్షి తెలిసికొని, దానికైన నిశ్చయత కలిగినప్పుడే మనస్సాక్షి శాంతముగా నుండగలదు.

పూర్వకాలమందు యిట్టి సంతృప్తి కలుగజేయు[19] బోధలు వినబడలేదు. కాని, యీ దిక్కులేని మనస్సాక్షి దాని స్వతం ప్రయత్నములపైననే ఆధారపడి యుండునట్లు తరుమబడెను. కనుక, సకల విధములైన క్రియలు చేపట్టబడెను. సన్యాసి[20] జీవితము ద్వారా కృపను సంపాదించవచ్చుననెడి ఆశతో కొందరు సన్యాసాశ్రమములలో ప్రవేశించునట్లు వారిని వారి మనస్సాక్షి పురికొల్పెను. మరికొందరు, కృపను సంపాదించు[21]కొని పాపములకు ప్రాయశ్చిత్తము చేసికొనుటకు ఆశతో ఎన్నో నూతన క్రియలను కల్పించుకొనిరి. అట్లు చేయుట ద్వారా, వారికి[22] సమాధానము దొరుకలేదని వారిలో అనేకులు కనుగొనిరి. కనుక, క్రీస్తునందలి విశ్వాసము ద్వారానే గాని, సత్క్రియల వలన దేవుని కృపను పొందలేవు అను సిద్ధాంతమును బోధించి దానిని శ్రద్ధగా మనకు అన్వయింపజేయుట కూడ అవసరమయ్యెను.

ఇక్కడ విశ్వాసమును గురించిన ప్రస్తావన[23] మన మధ్యలోకూడ కలిగెను. దయ్యములు, నిర్దేవులకుండు విశ్వాసము వంటిది కాక, అనగా, వారివలె, క్రీస్తు శ్రమచింతను, ఆయన పునరుత్థానమును నమ్ముట మాత్రమేగాక, క్రీస్తు ద్వారా మనకు పాపక్షమాపణయు కలుగుచున్నది అని నమ్మునట్టి నిజ విశ్వాసములైయున్నది అనియు మాలో బోధింపబడుచుండెను.

క్రీస్తులో వారికి కృపగల దేవుడున్నాడని ఎవరికి తెలియునో[24], వారు నిశ్చయముగ దేవుని నెరుగుదురు, దేవుని వేడుకొందురు, అన్యులవలె, వారు దేవుడు లేనట్టివారు కాదు.

ఎందుకనగా[25], దయ్యములు, దేవునిని కలిగియుండనివారు పాపక్షమాపణను గురించిన యీ నిబంధనను వారు విశ్వసించువారు కనుక, వారు దేవునికి విరోధముగా నుందురు. దేవునిని వేడుకొనరు, ఆయన దగ్గరనుండి మంచి ఏమైనను పొందుదుము అను నమ్మకము లేకుండ జీవింతురు. కనుక, పైన పేర్కొనబడినట్లుగా, పరిశుద్ధ లేఖనములు విశ్వాసమును గురించి చెప్పుచున్నవి గాని, ఆ విశ్వాసము దయ్యములు, దేవుడు లేనివారు కలిగియున్న విశ్వాస జ్ఞానము కాదు. హెబ్రీ 11:1లో చెప్పుచున్నట్లుగా, విశ్వాసము అనగా చారిత్ర్య ప్రస్తావనా జ్ఞానము మాత్రమేగాక, అది దేవునియందలి నమ్మకమును, ఆయన వాగ్దానముల నెరవేర్పు నందలి నమ్మకమునైయున్నది. ఆగష్టీను కూడ యీ విషయమును గురించి యిట్లు మనలను హెచ్చరించుచున్నాడు2. లేఖనములలో చెప్పబడిన "విశ్వాసము" అను పదమును దేవునియందు మనకుండవలసిన ప్రగాఢ విశ్వాసము. దేవుడ మన యెడల కృపగలిగి యున్నాడను నిశ్చయత కలిగియుండవలెననే కానీ, దయ్యముల వలె వట్టి చారిత్రాత్మక విషయ సంబంధ జ్ఞానము కలిగియుండుట మాత్రమే కాదని హెచ్చరించుచున్నాడు.

సత్క్రియలు తప్పనిసరిగాను, విధికృతముగాను[27] చేయుచుండవలెనుగాని వానివలన మనము దేవుని కృపను సంపాదించుటకు కాక, మనము దేవుని చిత్తమును నెరవేర్చుటకును, ఆయనను మహిమపరచుటకును వానిని చేయవలెనని మాలో కూడ బోధింపబడుచుండెను. పాపక్షమాపణ[28]ను తెలిసికొని అర్థము చేసికొనగలిగినది ఎల్లప్పుడును ఒక్క విశ్వాసము మాత్రమే. విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్మ[29] అనుగ్రహించబడినప్పుడు సత్క్రియలు చేయుటకు హృదయమును ప్రేరేపించబడును. అంతకు పూర్వము, పరిశుద్ధాత్మను కలిగియుండని[31] స్థితిలో నున్నప్పుడు, హృదయము మిక్కిలి బలహీనముగా నుండును. అంతేగాక, హృదయము దయ్యము వశ్తికి స్వాధీనమై[32] యుండును గనుక, నిస్సహాయులైన మానవులను అది అనేక పాపములలోనికి నడిపించును. గౌరవనీయమైనట్టియు[33], నిందారహితమైనట్టియు జీవితము జీవించ సమకట్టిన నైతిక తత్త్వవిద్యార్థులలో నిది గమనించుచున్నాము. వారు దీనిని నెరవేర్చలేకపోవుట మాత్రమేగాక, అనేకములైన బహిరంగ ఘోర పాపములలో పడిపోయిరి.

ఎవరిలోనైనను నిజమైన విశ్వాసము లేకుండగను[34], పరిశుద్ధాత్మ లేకుండగను, తన జీవితమును తన మానవబలముపైననే ఆధారము చేసి నడుపుకొనునో, అట్టివానిలో యీ పైవిధముగా జరుగును.

అందువలన, విశ్వాసమును గురించిన యీ ముఖ్య సత్క్రియలు చేయకూడదని నిషేధించుచున్నదని నిందించక, అది సత్క్రియలు చేయవలెననియు, అది ఎట్లు చేయవలెనో నడిపించునదియునైయున్నదని దానిని శ్లాఘించవలెను. ఎందుకనగా, విశ్వాసము లేనట్టియు, క్రీస్తులేనట్టియు మానవ స్వభావము, మానవశక్తిదానంతట అది ఎంత మాత్రమును సత్క్రియలు



చేయనేరదు; దేవునిని అర్థించి వేడుకొనను లేదు; శ్రమలలో ఓర్పు కలిగియుండలేదు; విధేయత చూపలేదు; కామోద్రేకములను విసర్జించలేదు మొ॥నవి. యోహాను 15:5లో నున్నట్లు - "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేదు" అని ప్రభువు తానే చెప్పినట్లు యిట్టి మహత్తరమైన, యదార్థమైన కార్యములు క్రీస్తు సహాయము లేనిదే చేయుటకు వీలుకాదు.

## నిబంధన - XXI పరిశుద్ధులు పూజ

పరిశుద్ధులుగా గుర్తింపబడినవారు కృపను ఎట్లు పొందిరో, వారిని విశ్వాసము ఎట్లు ప్రోత్సహించెనో, బలపరచెనో, ఆదుకొనెనో తెలిసికొనుట ద్వారా మన విశ్వాసము బలపడునట్లు పరిశుద్ధులను జ్ఞాపకము చేసికొనవలెనని మాలో కూడ బోధించబడెను. అంతేగాక, వారి సత్క్రియలు కూడ ప్రతివాని జీవితములో వానివాని పిలుపునుబట్టి సాదృశ్యములుగా నుండవలెను. కనుక, సార్వభౌములైన తమరు శ్రేష్టమైన దైవ పద్ధతిననుసరించి తురుష్కులపై యుద్ధము చేయుటకు దావీదు మాదిరిని అనుకరించవచ్చును. ఎందుకనగా, తమరిద్దరు రాజు బాధ్యత గలవారు గనుక తమ ప్రజలకు ప్రాణరక్షణ, కాపుదల యివ్వవలసియున్నారు.

కాని, పరిశుద్ధులుగా ప్రకటింపబడినవారిని ప్రార్థనలో ఆవాహన చేయుటకుగాని, వారి సహాయము నర్థించుటకుగాని, లేఖన నిదర్శనములు చూపించలేము. ఎందుకనగా, "దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసు నరుడు" (1 తిమోతి. 2:5). ఆయన ఒక్కడే రక్షకుడు, ఆయన ఒక్కడే ప్రధాన యాజకుడు, ఉత్తరవాది, దేవుని సన్నిధిని విజ్ఞాపన చేయువాడు (రోమా 8:34). మన ప్రార్థనలను వినుటకు ఆయన ఒక్కడే వాగ్దానము చేసెను. అంతేగాక, మన అవసరములన్నింటిలో యీ యేసుక్రీస్తువే వేడుకొని యదార్థముగా ఆయనను వెదకుటయే మహోత్కృష్టమైన దైవసేవ. "ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది మనకున్నాడు" (1 యోహాను 2:1).

విశ్వాసులు తమ నడవడికను సరిదిద్దుకొనుటకు సహాయముగాను, వారి మనస్సాక్షులకు ఉపశమనము కలిగించుటకును, సంఘములలో క్రైస్తవ శిక్షణ క్రమముగా బోధించగలుగునట్లును, విశ్వాసులు సరిదిద్దబడగలందులకును యీ సిద్ధాంతముల సంక్షిప్తము మాత్రమే మా సంఘములలో ప్రచారము చేసి బోధింపబడుచుండెను. దేవుని నామమును ఆయన వాక్యమును వ్యక్తీకరించుట వలన దేవుని యెదుట మన యాత్మలను, మన మనస్సాక్షులను తీవ్రమైన ప్రమాదములో పెట్టుటకు వాస్తవముగ మనమెన్నడును కోరకూడదు; మన బిడ్డలకుగాని, మన తరువాత వచ్చు తరముల వారికిగాని క్రైస్తవ సత్యమునకును, దేవుని పరిశుద్ధమైన కల్తీలేని వాక్యమునకును సరిపడు దానినే తప్ప, వేరొకబోధను ముందు తరముల వారికి

ఆరద్యముగ వదలనుకూడదు. ఈ శీర్షికలోని బోధనమంతయును పరిశుద్ధ లేఖనములపై క్షుణ్ణముగా ఆధారపడియున్నది గనుకను, సార్వత్రిక క్రైస్తవ సత్యమునకు విరుద్ధముగా గాని, ప్రతిఘంతకముగా గాని లేదు గనుకను, రోమన్ సంఘ సిద్ధాంతమునకు సహా (రోమా సంఘ బోధలు పితరుల వ్రాతలలో ప్రతిబింబించు స్థాయి వరకును) విరుద్ధముగా లేదు గనుకను, మేము చెప్పు పై సిద్ధంతములను ఒప్పుకొనకుండ ఉండలేరని మేమునుకొనుచున్నాము. కాబట్టి, మా బోధలు క్రైస్తవ మతమునకు విరుద్ధవాదమని ఎంచి, మా సంఘములను నిరాకరించి, వానినుండి తొలగియుండి, తమ్మును తాము వేరుపరచుకొనవలెనని అనుకొనువారు, తొందరపడి నిర్దయగా అఉట్ల చేయుచున్నారనియు, యిది క్రైస్తవ సర్వ ఐక్యతకు, రపేమకు విరుద్ధమనియు, అట్లు చేయుటకు దేవుని ఆదేశమునుండి గాని, లేక, పరిశుద్ధ లేఖనము నుండిగాని సరియైన ఆధారములు లేకుండగనే అఉట్ల చేయుచున్నారు. ఈ వాదము, యీ అభిప్రాయభేదము వలన విరోధము, ముఖ్యముగా, వివిధ పారంపర్యాచారములు, అపప్రయోగములను బట్టియే కలిగినవి. ఆధారము లేకుండగను, లోపము, కళంకము, దోషములు ప్రధాన నిబంధనలలో ఏమియు లేవు గనుకను, యీ మీ విశ్వాసపు టొప్పుకోలు దైవాధీనముతోను, క్రైస్తవ సిద్ధాంతబద్ధముగా నున్నదనియు గమనిచబడినది గనుకను, వీనిలో పారంపర్యముల దృష్ట్యా మాలోకొన్ని లోపములున్నప్పటికిని, కొన్ని పారంపర్యములను అపవాదులను మార్చినందులకు వానికగు స్థిరమైన, సరియైన ఆధారములు, కారణములు చూపగలమను నమ్మకము మాకున్నది గనుకను, బిషప్పులు మరికొంత సరళముగా వ్యవహరించవలెను.

## వివాదాస్పదమైన నిబంధనలు, ఇందు సరిదిద్దబడిన దుర్వినియోగములు వివరించబడెను

పైన చెప్పబడిన వానిని బట్టి, పరిశుద్ధ లేఖనములకుగాని, క్రైస్తవ సంఘములో సర్వ సామాన్యముగా బోధింపబడు దేనికైననుగాని విరుద్ధముగానున్న విశ్వాస నిబంధనలేమియు మా సంఘములలో బోధింపడుటలేదని స్పష్టముగా స్వయంవ్యక్తమగుచున్నది. అయినను, కొన్ని దుర్వినియోగములు సరిద్దబడెను (యిందు కొన్ని దుర్వినియోగములు ప్రవేశించి కొన్ని సంవత్సరముల తరబడిగా వడుకలోనున్నవి, మరికొన్ని హానికరమైన దౌర్జన్యముతో ప్రవేశపెట్టబడినవి), గనుక మా పరిస్థితులను బట్టి వానిని గురించిన నివేదిక నివ్వబద్ధులమై యున్నాము. ఎందుకనగా, క్రైస్తవ మతమునకు విరోధముగాగాని, నిరర్ధకముగా గాని, అవివేకముగా గాని మేము వ్యవహరించక దేవుని ఆజ్ఞకు బద్ధులమై (అన్ని ఆచారములకంటె దేవుని యాజ్ఞయే మిన్నయైనదని ఎంచుట తగినది) అట్టి మార్పులను అంగీకరించి



ప్రవేశపెట్టితిమని తమరి మహోన్నతమైన చక్రవర్తి సంబంధమైన సర్వాధికారము తెలిసికొని గ్రహించగలుగునట్లు మా వివరణ సమర్పించుచున్నాము.

## నిబంధన - XXII సంస్కారములో రెండు పదార్ధములు అందించుట

సంస్కారాచరణలో మాలో అనభిషిక్తులకు రొట్టె ద్రాక్షారసములు రెండున్నూ యిచ్చుచుందుము. ఎందుకనగా, దీనిని గురించి క్రీస్తు ఆజ్ఞ, ఆదేశము విపులముగా నున్నది – "దీనిలోనిది, మీరందరు త్రాగుడి" (మత్తయి 26:27). దీనిలోనిది అందరు త్రాగవలెనని క్రీస్తు యిక్క డవిపులమైన మాటలలో పాత్రను మాటలలో పాత్రను గురించి ఆజ్ఞ యిచ్చుచున్నాడు.

ఈ మాటలు అభిషిక్తులకే అన్వయించదు అని దాని అర్ధమును వ్యాఖ్యానించుదురేమోయనియు, యీ మాటలను గురించి ఎవరును శంకించి ప్రశ్నించకుండ ఉండునట్లును, పరి.పౌలు 1 కొరి. 11:20లో కొరింధులోని యావత్సంఘము సంస్కారములో యీ రెండు పదార్ధములు పుచ్చుకొనెనని సూచించుచున్నాడు. సంఘ పితరులు వ్రాసిన గ్రంధములలోను, సంఘ చరిత్రలోని ఉదాహరణముల ప్రయోగముల ద్వారా నిరూపించినట్లు, యీ యాచారము సంఘములో చాల కాలము వరకు అనుసరణలో నుండెను. తన కాలములో పాత్ర సహా అర్చకేతరులకు కూడ యివ్వబడెనని సిప్రియన్ పలుచోట్ల వ్రాయుచున్నాడు. ఈ సంస్కారమును ఆచరించిన అభిషిక్త గురువులు క్రీస్తు రక్తము కూడ ప్రజలకు యిచ్చినట్లు పరి.జెరోమ్ కూడ చెప్పుచున్నాడు. పోప్ తెలాసిస్ సహా, తానే సంస్కారమును విభజించకూడదు అని ఆజ్ఞాపించెను, శాసించెను. సంస్కారములో ఒక పదార్ధమునే పుచ్చుకొనవలెననెడి నియమము సంఘ చట్టములలో ఏ ఒక్కదానిలోనైనను చెప్పబడలేదు. కార్డినల్ క్యూసనస్ సంస్కారములో ఒకే ఒక పదార్ధమును యిచ్చుట ఎప్పుడు అంగీకరించబడెనో యనుదానిని గురించి చెప్పుచున్నప్పటికిని, ఒకే ఒక పదార్ధమును పుచ్చుకొను ఆచారము ఎప్పుడు ఎవరిద్వారా ప్రవేశపెట్టబడెనో ఎవరికి తెలియదు. కనుక దేవుని ఆజ్ఞకును, పూర్వాకాలమునకు సంబంధించిన సంఘ చట్టములకును విరుద్ధముగానున్న ఆచారమును ప్రవేశపెట్టుట న్యాయవిరుద్ధమైనదని స్పష్టముగా తెలియుచున్నది. అందును బట్టి, యీ సంస్కారమును క్రీస్తు సంస్థాపిత చట్టము ప్రకారము ఆచరింప నిష్టపడుచున్నవారి మనస్సాక్షులను భారభరితములుగా చేయుట యుక్తము కాదు, లేక, మన ప్రభు క్రీస్తు ఏర్పాటు చేసిన దానికి వ్యతిరేకముగా వ్యవహరించుమని వారిని నిర్బంధించుటయు యుక్తము కాదు. క్రీస్తు యీ సంస్కార అనుష్ఠాపన కార్యమునకు యీ విధముగా సంస్కారమును విభజించుట వ్యతిరేకముగా నున్నది గనుక, యీ సంస్కారమును సాంప్రదాయముగా ఊరేగింపుతో తీసికొని వెళ్లుటయు మేము విడిచిపెట్టినాము.

## నిబంధన - XXIII అభిషిక్త గురువుల వివాహము

అభిషిక్త గురువులు నైతికముగా పతనమై, నీతివిరుద్ధమై దుష్యమైన జీవితము గలిగి, సంయమముగల పవిత్ర జీవితము జీవించలేక, అసహ్యమైన, అవినీతికరమైన నడవడి కలిగియున్నారని ప్రపంచమంతటిలోను, ప్రజలందరిలోను, సామాన్యులలోనేమి, ఘనులలోనేమి, బిగ్గరగా వెలుగెత్తి మొరపెట్టుచున్నారు. ఇట్టి అమర్యాదకరమైన అపరాధమును, వ్యభిచారమును, తదితర కామాతురత పనులను విసర్జించుటకుగాను, మాలోని అభిషిక్త గురువులు కొందరు వివాహ జీవితములోనికి ప్రవేశించిరి. వారి మనస్సాక్షులలో కలిగిన ఆందోళన వలన బలవంతపరచబడినవారై వారీ కార్యమునకు సమకట్టుటకు కారణమయ్యెననియు చెప్పుచున్నారు. మరి ముఖ్యముగా, నీతివిరుద్ధమైన జీవితమును తప్పించుటకుగాను, ప్రభువైన దేవుడు వివాహ జీవితపు దశను స్థాపించెనని లేఖనములు నిర్దిష్టముగాను దృఢపరచుచున్నవి, ఎట్లనగా పౌలు: "జారత్వములు జరుగుచున్నందున ప్రతి వానికి స్వభార్య యుండవలెను" (1 కొరింథీ. 7:2) అనియు, మరియు "కామతప్తులగుట కంటె పెండ్లి చేసికొనుట మేలు" (1 కొరింథీ. 7:9) అనియు పౌలు చెప్పుచున్నాడు. అంతేగాక, "అనుగ్రహము నొందినవారు తప్పక మరి ఎవరును యీమాట అంగీకరింపనేరరు" (మత్తయి 19:11) అని క్రీస్తు చెప్పినప్పుడు, కొందరికే బ్రహ్మచారులుగా జీవించగల వరమున్నదని సూచించెననియు, అనగా, ఆయనకు మానవ స్వభావము పూర్తిగా తెలుసుననియు గమనించనగును. ఆది. 1:27 ప్రకారము దేవుడు మానవుని స్త్రీనిగాను పురుషునిగాను సృజించెను. దేవుని దగ్గర నుండి ప్రత్యేకమైన వరముగాని, దేవుని కృపగాని లేకుండగనే, మానవుని తీర్మానముల వలనగాని, మానవుని ప్రతిజ్ఞ, శపథము, వాగ్దానము వలనగాని మహోన్నతుడైన దేవుని సృష్టిని మార్చుటకుగాని, మెరుగు పరచుటకుగాని మానవశక్తి సమర్థతలలో ఉన్నదో, లేదో అనునది వ్యక్తుల విషయములలో, ఏ సత్ఫలితము లభ్యమయ్యెను? వివిధ సందర్భములలో, నమ్మదగిన నిగ్రహము గల జీవిత విధానములో ఏమి ప్రతిఫలము కన్పించుచున్నది. అనేకమంది జీవితములలో గౌరవమైనట్టియు, నిజాయితీయయినట్టియు అనేకులు తమ అవసాన చివరిదశలో వారి మనస్సాక్షులు ఎంత భయంకరమైన యమ యాతన ననుభవించిరో బాహాటముగా తెలిసిన విషయమే, అనేకులు దీనినంగీకరించిరి కూడాను. దేవుని వాక్యమును ఆయన ఆజ్ఞలను ఏ మానవ ప్రతిజ్ఞలు, చట్టముల వలన ఎవరును మార్పు చేయలేరు గనుక, మాలోని అభిషిక్త గురువులు, పరిచారకులు వివాహమాడుట ఆచారయుతముగా నున్నదని సంఘపితరులు వ్రాసిన గ్రంథముల నుండియు, క్రైస్తవ సంఘ చరిత్ర నుండియు నిరూపించవచ్చును. కనుకనే, పౌలు 1 తిమోతి 3:2లో "అధ్యక్షుడగు వాడు నిందారహితుడును ఏకపత్నీ పురుషుడును (ఒకేసారి వివాహమాడిన వాడును)



అయి యుండవలెను" అని చెప్పుచున్నాడు. నాలుగు వందల సంవత్సరముల క్రితము నుండియే జర్మనీలో అభిషిక్త గురువులు బ్రహ్మచర్య వ్రతము నవలంబించవలెనని నిర్బంధించబడిరి4. ఆ సమయములో నొక ప్రమాద జనకమగు బలమైన నిరోధకోద్యమము తలయెత్తి అభిషిక్త గురువులు బ్రహ్మచర్యావలంబన సంబంధమగు పోపు ఆ దేశమును ప్రచురించిన మెయన్స్ ఆర్చి బిషప్పును మరకరమైన ప్రమాదములోనికి దంచునట్లుగ, అభిషిక్త గురువులు సమాజమంతయు తిరుగుబాటు చేసిరి. బ్రహ్మచర్యమును గురించిన యీ పోపు ఆదేశమును మిక్కిల తొందరపాటుతోను, అసభ్యమైన పద్ధతితోను బలముగా వెంటనే అమలుపరచిరి, యిందు, అభిషిక్త గురువులు యికముందు వివాహము చేసికొనకూడదని శాసించుట మాత్రమేగాక, చాలాకాలము క్రిందటనే వివాహమైన వారు వారి వివాహములను రద్దుచేసికొని వారి భార్యలను విడనాడవలసినదిగా ఆజ్ఞాపించెను. ఇది దైవ చట్టమునకును, స్వాభావిక, పురపాలక చట్టములకు మాత్రమే గాక, పోపులే చేసిన సంఘ చట్టములకును, ప్రముఖమైన సంఘ ఆలోచనా సంభలు చేసిన తీర్మానములకును యివి బొత్తుగా వ్యతిరేకముగా నున్నవి6. అట్లు బలవంతముగా ప్రవేశపెట్టబడిన బ్రహ్మచర్యము వివాహమును నిషేధించుట (వివాహము దేవుడే స్థాపించి, అందు మానవునికి స్వాతంత్ర్యత నిచ్చెను గదా) ఎప్పుడును మంచి పరిణామములను కలుగచేయలేదు సరిగదా, దానికి బదులుగా, గొప్ప అవినీతికరమైన నడవడికకు, భ్రష్టతకు, మహా కళంకమునకును తావిచ్చెనని పవిత్రమైన మేధావులనేకుల అట్టి అభిప్రాయములను, భయ సందేహములను వ్యక్తపరచిరి. అభిషిక్త గురువులకు వివాహమును నిషేధించుటకు కొన్ని కారణములుండుట సరియేమోగాని, వానికంటె మరీముఖ్యమైన, వానికంటె మరీ మంచివైన, బలమైన కారణములు వారు వివాహము చేసికొనుటకు అనుమతించుటకు కలవు అని Pius II అను పోపు అనేక పర్యాయములు చెప్పెననియు, అట్లని తాను అనుమతించి చెప్పినట్లుగా ఎత్తి చూపవచ్చుననియు తాను చెప్పినట్లు తన జీవిత చరిత్ర చూపుచున్నది7. అప్పుడున్నటువంటి తీవ్రమైన భయ సందేహములనుబట్టి యుక్తాయుక్త పరిజ్ఞానము, వివేకము గల Pope Pius పై విధముగా చెప్పెననుటకు ఏమియు సందేహములేదు.

పరిశుద్ధ లేఖనములు ప్రవచించుచున్నట్లుగ, యీ కడవరి దినములలో ప్రపంచము పూర్వముకంటె మరెక్కువగా చెడిపోయి ప్రవర్తించుచున్నదనియు, మానవులు మరెక్కువగా బలహీనులగుచు, శారీరకముగ దృఢసంకల్పము లేనివారగుచున్నారను వాస్తవిక విషయములను మహోన్నతమైన తమరి చక్రవర్తిత్వాధికారముపట్ల అభినివేశముతో శ్రద్ధాభక్తులు గల మేము, ప్రసిద్ధికెక్కిన క్రైస్తవ చక్రవర్తియైన మతరు పరిగణింతురని మేము నమ్ముచున్నాము.

కాబట్టి వివాహమును నిషేధించుట వలన జర్మనీ దేశములో మరి నీచమైన కామాతురత, అవినీతికరమైన జీవితనడక, సాధారణ ప్రవృత్తిలో లేదా అనుభవములో నుండకుండునట్లు

పైజెప్పిన వాస్తవిక విషయమును గుర్తించుట మిక్కిలి అవసరమును, లాభదాయకమును, క్రైస్తవ పద్ధతియునైయున్నది. మానవులలోని కాతురత వలని బలహీనతలను, అపవిత్రతను తొలగించుటలో సహాయపడుటకుగాను వివామమును ఏర్పరచి దానిని స్థాపించిన దేవుడు[15] తప్ప, యీ విధానమును మార్చుటకుగాని, దేవునికంటె మరి ఎక్కువ వాంఛనీయముగగాని, జ్ఞానయుక్తముగాగాని మరియొక ఏర్పాటు చేయుటకుగాని మరింకెవరికిని శక్యముకాదు, తరముకాదు.

మానవ బలహీన స్వభావమునుబట్టి మరి[16] ఎక్కువ అపరాధములు చేయునట్టి అవకావములు తొలగించుటకునుగాను, దాని తీవ్రతను, కాఠిన్యమును కొన్నిసార్లు సడలించుట అవసరమని సంఘ పురాతన చట్టములు కూడ చెప్పుచున్నవి8.

ఈ సందర్భములో యిట్లు సడలించుట క్రైస్తవ ధర్మమును, మిక్కిలి అవసరమునైనదియునై యున్నది. క్రైస్తవ సంఘమునకు పరిచర్య చేయునైయున్న అభిషిక్త బోధకులు, మరియు అభిషిక్త వర్గమంతయు, మరియు అందు ముఖ్యముగా సంఘకాపరులు, మరియు తదితరుల వైవామిక జీవితము, క్రైస్తవ సంఘమంతటికిన్ని ఎట్లు హానికరముగాను, అననుకూలముగాను ఉండును? వివాహమును గురించిన యీ కఠినమైన నిషిద్ధము దీర్ఘకాలము అమలులోనున్న యెడల, భావికాలములో అభిషిక్త బోధకులకు, సంఘకాపరులకు మిక్కిలి గొప్ప కొరత ఏర్పడును.

ఇదివరలో మేము చెప్పినట్లుగాని, అభిషిక్త బోధకులును, అభిషిక్త బర్గము యావత్తును వివాహము చేసికొనవచ్చును అనునది. దేవుని వాక్యము, దేవుని ఆజ్ఞపై ఆధారపడియున్నది. అంతేగాక, అభిషిక్త బోధకులు వివాహము చేసికొనిరనియు, బహ్మచర్యవ్రతము క్రైస్తవ మత విరుద్ధమైన బయంకర అపరాధమునకు, విస్తారమైన వ్యభిచారమునకు, హృదయమును తల్లడిల్లజేయు ఘోరమైన అవినీతికిని, అసహ్యకరమైన భ్రష్టతకును కారణమని, బష్మపీఠము గలిగి నిర్దిష్ట ప్రాంతమంతటికి ప్రధానమైన 'చర్చి'లో పరిచర్య చేయు అభిషిక్త వర్గములోని యదార్థపరులైన కొందరును, రోమా పట్టణములోనికి రాజపరవారములోని వారున్ను దీనిని తరుచుగా అంగీకరించి ఋజువు పరచుచున్నారు, మరియు అభిషిక్త వర్గములోనిట్టి అవినీతి ప్రబలియున్నందుననే. దేవుని ఉగ్రతకు అది తావిచ్చుచున్నదనియు చరిత్ర ఋజువు పరచుచున్నది. కనుక క్రైస్తవ వివాహము నిషేధించబడుట మాత్రమేగాక, అనేక ప్రదేశములలో మిక్కిలి త్వరితగతిని అది ఒక గొప్ప అపరాధమని దానికొరకై శిక్షించుట మిక్కిలి విచారకరమైన సంగతి పరిశుద్ధ లేఖనములలో వివాహమును గౌరవముగా నెంచవలెనని దేవుడు స్పష్టముగా ఆజ్ఞాపించినప్పటికిని, రాజ్యాంగ చట్టములను, ఎక్కడైతే చట్టములు, న్యాయము నెలకొల్పు ఏర్పాటులు స్థిరముగా నున్నవో, అక్కడెల్లను, వివాహము మిక్కిలి ఘనముగా కొనియాడబడెను. మన తరములో మాత్రమే, వారు వివాహమాడెరను నేరమునైననే అమాయక ప్రజలను హింసిప



మొదలిడిరి – అందును, వైవాహిక అభిషిక్త బోధకులను, కాని, అందరికంటె వీరినే హింసిచకుండ వదలివేయవలసినది. అయినప్పటికిని, యిది దేవుని చట్టమునకు మాత్రమేగాక, సంఘ చట్టమునకు కూడ విరుద్ధముగా నిర్వర్తించబడుచున్నది 1 తిమోతి 4:1, 3లో వివాహము చేసికొనకూడదని నిషేధించు బోధను 'దయ్యముల బోధ' అని చెప్పుచున్నాడు. మొదటినుండియు అపవాది నరహంతకుడు అని క్రీస్తు తానే నిష్కర్షగా బోధించెను (యోహాను 8:44). ఈ రెండు విషయములు కూడ ఒక దానిలో నొకటి చక్క యిమిడిపోవును, ఎందుకనగా, వివామమును నిషేధించుట అపవాది చెప్పు సిద్ధాంతము, యీ సిద్ధాంతమును ఉల్లంఘించు వారిని అంత కౄరముగా రక్తము చిందించి చంపుట ద్వారా దీనినమలుపరచుటయు నైతాను పనియే.

ఏది ఏమయినను, దేవుని ఆజ్ఞను మార్చుటకుగాని, దానిని నిర్మూలము చేయుటకు గాని శక్తిగల ఏ మానవ చట్టమైనను ఎట్లు లేదో, అట్లే, ఏ ప్రతిజ్ఞ శపథమైనను దేవుని ఆజ్ఞను మార్చలేవు. కనుకనే పరి. సిప్రియన్ స్త్రీలకు యిట్లు సలహా నిచ్చుచున్నాడు – వారి కన్యత్వమునకు సంబంధించిన పవిత్ర జీవితమునకైన ప్రతిజ్ఞలను అమలు జరుపుకొనలేకపోయినవారు తప్పనిసరిగా వివాహము చేసికొనవలెను. ఆయన వ్రాసిన పదునొకండవ పత్రికలో సిప్రియన్ యీ విధముగా వ్రాయుచున్నాడు. "తాము తమ కన్యత్వమును నిలుపుకొనుటకు యిష్టము లేకపోయినను లేక, దానిని కాపాడుకొనలేకపోయినను, కామోద్రేకము వలన దహింపబడుట కంటె వివాహము చేసికొనుట వారికి మేలు, మరియు వారి సోదర సోదరీమణులు అపరాధములో పడు అవకాశము యివ్వకుండ వారు చూడవలెను.

మరియు, అభిషిక్త బోధకులలో అనేకులు మరియు క్రైస్తవ సన్యాసులు వాస్తవముగా ఏమియు తెలిసికొనకుండానే వారి యౌవన వయసులోనే యీ బ్రహ్మచర్య వ్రతము చేబట్టిరి. వీనితోపాలుగా, తాను యౌవన వయసులోనే యీ బ్రహ్మచర్యావలంబన శపథము చేసికొనిన వారి యెడల సంఘ చట్టములు చాల సౌమ్యముగాను, మర్యాదగాను ఉన్నవి.

## నిబంధన - XXIV మాస్

మాస్‌ను మేము రద్దు చేసితిమను నింద అన్యాయముగా మాపై మోపబడెను[2]. అదియు గాక, ప్రజలు సంస్కారమునకు, మాస్‌కు హాజరగుటకు పురికొల్పబడగలందులకు, పరిశుద్ధ సంస్కారమును గురించి ప్రజలకు మేము తరుచుగాను, అతి శ్రద్ధతోను బోధించుచున్నాము – ఆ సంసారము ఎందుకు స్థాపించబడెనో, దానినెట్లు ఉపయోగించుకొనవలెనో (అనగా, భయకంపిత మనస్సాక్షులను యీ సంస్కారము ఒక ఆదరణగా నుండును) అను విషయమును బోధింతుము. ప్రభురాత్రి భోజన సంస్కారమును గురించి ఉండిన తప్పుడు బోధలను గురించి

కూడ ప్రజలకు తగిన బోధన, శిక్షణ నిచ్చుచున్నాము. ప్రజల అవగాహనము కొరకుగాను[2] ల్యాటిన్ భాషలో చెప్పబడు ప్రత్యుత్తరములతోపాటు, జర్మన్ భాషలో కొన్ని సంగీతములు పాడు ఏర్పాటు తప్ప మాస్‌ను అనుసరించు విషయములలో గమనించదగిన మరి ఏ విధమైన మార్పులు యీ లోపుగా ప్రవేశపెట్టబడలేదు. ఆచారములన్నిటియొక్క ముఖ్యోద్దేశము యేసును[3] గురించి ప్రజలు తెలిసికొనవలసిన దానిని బోధించుటయే గదా. అయినప్పటికిని, అందరకు తెలిసినట్లుగానే, మనకంటె ముందున్నవారి కాలములో యీ మాస్ అనేకరీతులుగా దుర్వినియోగపచబడెను – అనగా, దానినొక సంతగా మార్చి, దానిని అమ్ముట, కొనుటలతో, దాదాపుగా అన్ని 'చర్చెస్'లో ధనసముపార్జనకై దానిని వాడుట మనమెరిగినదే. అట్టి దురాచారములను భక్తిపరులును, విద్యావంతులైన వారనేకులు మనకంటె ముందు అనేక పర్యాయములు ఖండించిరి[4]. ఈ విషయములను గురించి మా గురువులు బోధించినందువలనున్ను, ప్రతి క్రైస్తవుడు పాటించవలసిన గొప్ప బాధ్యతను గురించియు హెచ్చరించినందువలనున్ను (అనగా, ఎవడు యోగ్యముగా ప్రభువుయొక్క రొట్టెను, తినునో, లేక ఆయన పాత్రలోనిది తాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును)[5], యిప్పటి వరకు నిర్బంధముగాను, ఒత్తిడి వలనను డబ్బు కొరకు ఏర్పాటు చేయబడు మాసెస్‌ను, మరియు 'ప్రత్యేక మాసెస్'ను మా 'చర్చెస్'లో మానివేయబడును.

అదే సమయములో, తన మరణము వలన మన జన్మ పాపమునకు మాత్రమే క్రీస్తు పాప పరిహారము చేసెననియు మరియు, మన యితర పాపముల పరిహారార్థమై 'మాస్'ను బలియర్పణగా స్థాపించెను హేయకరమైన తప్పు సిద్ధాంతము ఖండించబడెను. కనుక ఈ సిద్ధాంతమునుబట్టి, మాస్ అనునది బ్రతికియున్న వారికి, చనిపోయిన వారికి ఒక బలియర్పణగా మార్చబడెను, కనుక, యీ బలియర్పణ ద్వారా మన పాపము తీసివేయబడి మనతో దేవుడు సమాధానపరచబడును. దీనిని బట్టి, ఒక వ్యక్తి కొరకై ఏర్పరచబడిన ప్రత్యేకమైన మాస్‌కు ఉన్నంతశక్తి, అనేకులు కొరకై ఏర్పరచబడిన ఉమ్మడి మాస్‌కు ఉందునాయను మీమాంస బయలుదేరెను. ఇందును బట్టి, అసంఖ్యాకములైన మాస్‌లు చేయువాడుక ప్రవేశించెను. వీని ద్వారా, మానవులు వారికవసరమైన దేదైనను, దేవుని యొద్దనుండి పొందగలమను నమ్మకము ఏర్పడెను. కనుక, క్రీస్తులో విశ్వాసముంచుట, దేవుని కొరకైన వాస్తవిక సేవచేయుట మరుగునడెను.

ఈ పరిస్థితులనుబట్టి, యీ సంస్కారము తగు రీతిగా ఎట్లు ఆచరించవలెనోయను విషయము ప్రజలకు తెలుపగలందులకు మా గురువులకు శిక్షన యివ్వవలసిన అవసరత నిస్సందేహముగ ఏర్పడెను. మొట్టమొదటిదిగా, జన్మ పాపమునకేగాని, తదితర మరి ఏవిధమైన



పాపములకుగాని మరియొక్క విధమైన బలియర్పణ ఏదియు లేదుగాని, అన్నింటికి సరిపోయినది ఒక్కటియే, అది యేసుక్రీస్తు యొక్క ఒకే ఒక మరణమే పాప పరిహారము అనుగ్రహించునని పరిశుద్ధ లేఖనములలో అనేక చోటులలో చూపించబడినదని మా గురువులు బోధింపబడిరి. శిక్షణ నివ్వబడిరి. ఎందుకనగా, హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలో "క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడెను9 అని వ్రాయబడియున్నది. క్రీస్తు మరణము ఒక్క జన్మపాపమునకేగాని, మరి తదితర పాపములకు పరిహారము కలుగజేయదు అని చెప్పు సిద్ధఅంతము యిదివరకెన్నడును విననట్టి నూతన సిద్ధాంతమైయున్నది. అందునుబట్టి, యీ తప్పు సిద్ధాంతమును అన్యాయముగ ఖండించలేదని ప్రతివారును తెలిసికొనవలెను.

రెండవదిగా, దేవుని కృపను విశ్వాసము ద్వారానేగాని, సత్క్రియల మూలమున పొందలేమని పరి.పౌలు బోధించెను. గురువుకు మాత్రమేగాక, ప్రపంచమంతటికిని, తదితరులకును, బ్రతికియున్నవారికిని, చనిపోయినవారికిని, యీ మాస్ అను క్రియను చేయుట ద్వారా, అది పాపమును తీసివేసి, దేవుని యొద్దనుండి కృపను, అనేకములైన వివిద లాభములను సంపాదించునని తలంచువారు, పరి.పౌలు బోధకు స్పష్టముగాను, వ్యతిరేకముగాను యీ మాస్‌ను దుర్వినియోగము చేయుచున్నారు.

మూడవదిగా, పాపము కొరకై బలియర్పించు అవకాశము కలుగజేయుటకు యీ పరిశుద్ధ సంస్కారము నియమింపబడలేదు. ఎందుకనగా, యీ బలి (క్రీస్తు మరణము) యిప్పటికే అర్పించబడియుండెను. కాని, యీ సంస్కారము ద్వారా కృప, పాపక్షమాపణ క్రీస్తు వలన మనకు వాగ్దానము చేయబడినవని గ్రహించినప్పుడు, మన విశ్వాసమును ఉత్తేజపరచి, మన మనస్సాక్షులను ఊరడిల్లిచేయుటకు యీ సంస్కారము స్థాపించబడెను. కనుక, యీ సంస్కారమునకు విశ్వాసము మిక్కిలి అవసరము, విశ్వాసము లేకుండ దాని నాచరించిన యెడల అది నిరర్థకము, నిష్ప్రయోజనము.

కాబట్టి, మాస్ యితరుల పాపములు పోగొట్టుటకైన బలియర్పణ కాదు గనుక, అది బ్రతియున్నవారికి గాని, చనిపోయినవారికిగాని , కాని, అది గురువుతో సహా, తదితరులకు కూడాను, ఎవరి పాపముల కొరకు వారే పొందునటువంటి సమభాక్త్వము గనుక, దానిని యీ దిగువ రీతిగా మాలో ఆచరించుచున్నాము; పరిశుద్ధ దినములయందు, మరియు సంస్కారికులు హాజరైన యితర సమయములలోను మాస్ ఆచరణ ఏర్పాటు చేయబడును, అప్పుడు యిష్టమున్న వారు దానిని పుచ్చుకొందురు. ఆవిధముగ మాస్‌ను ఆచరించవలసిన సరియైన పద్ధతిలో దానిని మాలో భద్రముగ నిలిపి ఉంచినాము. పూర్వమునుండియు సంఘములో యీ విధముగానే అనుసరించుచుండిరి. పరి.పౌలు వ్రాసిన 1 కొరి. 11:20 ద్వారా ఋజువగుచున్నదిదియే. మరియు, సంఘ పితరులనేకులు కూడ దీనిని గురించి యీ

విధముగానే వ్రాసిరి. గురువు ప్రతిదినము నిలువబడి, కొందరిని సంస్కారము పుచ్చుకొనుటకు ఆహ్వానించుట, మరికొందరిని రాకూడదని నిర్బంధించుట అను దానిని గురించి క్రిసోస్టమ్ యిట్లు వ్రాయుచున్నాడు4. సంఘమునకు సంబంధించిన ప్రాచీనపు శాసనములు కూడ యిట్లు చెప్పుచున్నవి. ఒక వ్యక్తి సంస్కారము పుచ్చుకొనిరి, ఎందుకనగా, నికేయ సభాశాసనము యీ విధముగా చెప్పెను. "గురువులు పుచ్చుకొనిన తరువాత, డీకన్లు సంస్కారము పుచ్చుకొనవలెను, అనగా, బిషపు దగ్గర నుండి క్రమముగా లేక, గురువు దగ్గరనుండి క్రమముగా"[5].

కనుక, సంఘములో పూర్వకాలము నుండి వాడుకలో లేచి క్రొత్తదేదియు ప్రవేశపెట్టబడలేదు గనుకను, గురుమండలములో ఆచరించు మాస్ తప్ప వేరే యితర మాస్‌లు ఆచరించనక్కరలేదు (అందు, అనేకములైన దురలవాటులు ప్రవేశించినవి గనుక) అను ఆ ఒక్క ప్రముఖ మార్పు తప్ప, మాస్‌ను ఆచరించు బహిరంగ ఆరాధనలలో యితర మార్పులేమియు మేము ప్రవేశపెట్టలేదు. ఈ విధముగ మేము మాస్ ఆచరించుట విమతమనిగాని, క్రైస్తవ మత ఆచారము కాదు అనిగాని, ఖండించకూడదు. గత కాలములో, పెద్ద సంఘములలో స హా అనేకమంది ప్రజలు హాజరైనప్పటికిని, మాస్ ప్రతిదినము ఆచరించబడలేదు. ఎట్లనగా Tripartita Hisotry, Mook 9 ప్రకారము అలెగ్జాండ్రియలో బుధవారము, శుక్రవారము లేఖనములు చదివి వివరించబడెను యీ ఆరాధనలన్నియును మాస్ ఆచరించబడకుండగనే జరిగించబడెను[8].

## నిబంధన - XXV పాపములు ఒప్పుకొనుట

పాపములు ఒప్పుకొనుట అను ఆచారమును మాతో ఉన్న అభిషిక్త గురువులు నిర్మూలము చేయలేదు. ముందుగానే పరీక్షింపబడి పాపక్షమాపణ పొందినట్లుగా ప్రకటింపబడనివారికి సంస్కారము ఆచరింపబడకుండ ఆచారము మాలో ఆచరణలో నుంచబడెను. దానితోపాలుగా, పాపక్షమాపణ ప్రకటనను గొప్పదిగాను, ప్రశస్తమైనదిగాను ఎంచి దాని నాధిక్యము నాపాదించుకొనునట్లుగా, పాపక్షమాపణ ప్రకటన వాక్యము యిచ్చు ఆదరణను గురించి ప్రజలు మిక్కిలి శ్రద్ధగా బోధింపబడుచున్నారు. మరియు ఆదేశమును పొందుదురు. దానిని ప్రకటించునది మానవ స్వరము, మానవ మాట కాదు, కాని అవి పాపక్షమాపణ నన్నుగ్రహించునట్టి దేవునియొక్క వాక్కు, ఎందుకనగా, అది దేవుని ఆజ్ఞానుసారముగా దేవుని స్థానేచేయబడిన ప్రకటన. భయాందోళనలతో నిండియున్న మనస్సాక్షులకు యిది ఎంత అవసరమో, ఎంత ఆదరణగానుండునో యను విషయమును వివరించుచు యీ యాజ్ఞను, పోపుకు సంక్రమించుకొనిన క్రైస్తవ మత సంస్థాధిపత్యము, ముఖ్యముగా తాళపు చెవులపైని



అధికారమును గురించి గొప్ప శ్రద్ధాభక్తులతో మేము బోధింతుము. మరియు, పరలోకము నుండి దేవుని స్వరము వినినట్లుగానే, యీ పాప క్షమాపణ ప్రకటనను పరిగణించి నమ్మవలెనని దేవుడు కోరుచున్నాడనియు, అట్టి విశ్వాసము వలననే మనము పాపక్షమాపణ పొందుదుమని తెలిసికొనవలెనని కూడ మేము బోధించుచున్నాము. ఇట్లు పాపములను ఒప్పుకొనవలెనని పూర్వకాలమంఉ బహుగా బోధించిన బోధకులు యింత అవసరమైన విషయములను గురించి ఎన్నడైనను ఒక్కమాటయైనను చెప్పలేదు సరిగాదో, దానికి మారుగా, పాపముల జాబితాను గణనము చేయుచు, వానికై చెల్లించవలసిన పరిహారములు, పాపక్షమాపణ పత్రములు, పుణ్యక్షేత్ర యాత్రలు మొ॥వానిలో మనస్సాక్షులను హింసిచెడివారు. మేము నిజమైన క్రైస్తవ పశ్చాత్తాపమును[6] గురించి సరియైన రీతిగానే వ్రాసి బోధించుచున్నామనియు, యిది క్రితములో చాలాకాలము నుండి చేయని విషయమును అయి యున్నదనియు, మా ప్రత్యర్థులే అంగీకరించుచున్నారు.

పాపములను ఒప్పుకొనుటను గురించి మేము[7] చెప్పునదేమనగా ఎవ్వరును వారి పాపములను సవివరముగా పునఃకథనము చేయబలవంతముగా చేయనక్కరలేదు, వానిని లెక్కించనక్కరయులేదు ఎందుకనగా, అట్లు చేయుట సాధ్యమైన పనికాదు. అది కేవలము దుస్సాధ్యము. సంకీర్తనముల గ్రంధకర్త చెప్పుచున్నట్లు, "తన పొరపాటులు కనుగొనగల వాడెవడు?"[9] యిర్మీయా కూడ చెప్పుచున్నట్లు. "హృదయము అన్నింటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధిగలది, దాని గ్రహింపగల వాడెవడు?"[1] శోకగ్రస్తమై హేయమైన మన మానవ స్వభావము పాపములలో పూర్తిగా మునిగియున్నది గాని, వాని నన్నిటిని కనుగొనుటకును, తెలిసికొనుటకును అసాధ్యము, కనుక, మనము ఎంచి, లెక్కపెట్టి ఒప్పుకొనిన వాటికే పాపక్షమాపణ అనుగ్రహించుట అయినట్లైన, అట్టితరి, మనము పొందు సహాయము అతి స్వల్పము, లేక శూన్యమే, ఇందునుబట్టి, ప్రజలను వారి పాపములను గురించి సంపూర్తి లెక్క యిమ్మని వారిని నిర్బంధించ నవసరములేదు. సంఘ పితరుల అభిప్రాయము[10] కూడ నిదియేనని De poenitentia లో క్రిసోస్టమ్ మాటలు యీ దిగువ రీతిగా చెప్పబడెనని చూడగలము'' – నిన్ను నీవు బహిరంగముగా నీ నిజ స్వరూపమును బయలుపరచుకొనవలెననిగాని, యితరుల యెదుట నిన్ను నీవు అపరాధివిగా నిందించుకొనక్కరయులేదు, కాని, "నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము"[2] అని చెప్పుచున్న ప్రవక్తకు లోబడుము. కనుక, నీ నాలుకతోగాక, నీ మనస్సాక్షిలోను, నీ ప్రార్థనలో చెప్పుచు, న్యాయాధిపతియైన ప్రభువైన దేవునికి నీ పాపములను ఒప్పుకొనుము"3. కాబట్టి పాపములను వివరముగా పేర్కొని లెక్కించనవసరములేదని క్రిసోస్టమ్ చెప్పుచున్నట్లు యిక్కడ మనము స్పష్టముగాను, దృఢముగాను చూడగలము – X లోని పుట అంచున వ్రాయబడిన విరణలో

కూడ అట్టి పాపపు టొప్పుకోలు కొరకైన నియమము లేఖనములలో లేదుగాని, అది సంఘము వలననే ప్రవేశించబడెనని చెప్పబడినది. అయినను, మాలో కూడ ఉన్న అభిషిక్త బోధకులు పాపక్షమాపణ ప్రకటనము గావించుటకై, యీ పాపపు టొప్పుకోలు ఆచారమును వాడుకలో నుంచియున్నారు (ఎందుకనగా, యీ పాప క్షమాపణ ప్రకటనకై పాపపుటొప్పుకోలు ఆచారము ప్రధానమైనదియును, అతి ప్రాముఖ్యమైనదియునైయున్నది). ఈ పాపక్షమాపణ ప్రకటనను భయాందోళనలతో నున్న మనస్సాక్షులకు ఆదరణ నిచ్చుటకును, మరి యితర కారణములను యిది మిక్కిలి అవసరము.

## నిబంధన - XXVI ఆహార పదార్థములలో విచక్షణ

పాపమునకు పరిహారము కలుగునట్లు చేయుటకును, మరియు దేవుని కృపను పొందునట్లు చేయుటకును, మానవులచే నిర్మింపబడిన భోజన పదార్థములలోని విచక్షణను పాటించుటను గురించియు, తదితర పారంపర్యములను గురించియు పూర్వకాలములో ప్రజలు బోధించి, ప్రకటించి, గ్రంథములు వ్రాసిరి5. ఈ కారణమును బట్టి నూతన విధములైన ఉపవాసములు, నూతన ఆచారములు, నూతన దీక్షావర్గములు మొ॥నవి ప్రతిదినమును నూతనముగా కల్పించబడెను. ఇవే దేవునికి అవసరమైన సేవాకృతములనియు, వీనిని ఆచరింపక ఉద్రిక్తమగు అత్యవసరమైన పద్ధతిలో అమలులోనికి తెచ్చుటకు అతి చురుకుగా తోడ్పాటు నిచ్చిరి. దీనికి ప్రతిఫలము[3]గా హానికరములగు తప్పులు అనేకములుగా సంఘములో బయలుదేరినవి.

మొదటిగా, క్రీస్తు కృపను గురించినట్టియు, మరియు విశ్వాసమును గురించినట్టియు బోధ మరుగుపరచబడెను, అయినను సువార్త వాని కొరకై మనలను హృదయపూర్వకముగ ప్రేరేపించుచు, క్రీస్తు మన కొరకు నెరవేర్చిన పరిహారమే అన్నింటికన్న మిన్నయు, అమూల్యమైనదనియు, క్రీస్తునందలి మన విశ్వాసమే అన్ని క్రియలకన్నా ఎక్కువైనదనియు ప్రబలముగ మనకు నొక్కి చెప్పుచున్నది. ఈ విషయములో, మోషే ధర్మశాస్త్రమునకును, మానవులచే5 కల్పించబడిన పారంపర్య ఆచారములకున్ను విరుద్ధముగా పరి.పౌలు మిక్కిలి బలముగా పోరాడి, దేవుని దృష్టిలో మనము చేయు క్రియలవలన ఎంత మాత్రమును మంచివారలముగా ఎంచబడముగాని, క్రీస్తునందు మనకున్న విశ్వాసమును బట్టి క్రీస్తు నిమిత్తమే మనము కృపను పొందినవారలముగా ఎంచబడుదుము అని తెలిసికొనవలెనని బోధించుచున్నాడు. కాని, నియమిత ఉపవాసములు చేయుట వలనను, భోజన పదార్థములలోను, దుస్తులలోను విచక్షణను పాటించుట వలనను, కృపను సంపాదించుకొనగలము అని బోధించు వారి వలన యీ బోధ పూర్తిగా అర్పివేయబడెను, మరియు తుడిచివేయబడెను.

రెండవదిగా, యిట్టి పారంపర్యములు దేవుని ఆదేశములను మరుగుపరచెను, ఎందుకనగా, యీ పారంపర్యములు దేవుని ఆదేశములకంటె మిన్నగా పైకెత్తబడి ప్రశంసించబడెను. ఎవరైతే యీ విధముగా పండుగల్ని[9] నాచరించిరో, యీ విధముగా ఉపవాసముండిరో, యీ విధముగా దుస్తులు ధరించిరో, వారే ఆత్మ సంబంధమైనట్టియు, క్రైస్తవ మత సంబంధమైనట్టియు జీవితము జీవించిరి అని యెంచబడెను. యిదంతయు కూడ క్రైస్తవ జీవితముగానే పరిగణించబడెను. దీనికి ప్రతిగా, అవసరములైన యితర సత్క్రియలన్నియును ఐహిక, ప్రాపంచిక, సంపారిక సంబంధమైన క్రియలుగా నెంబడెను. అనగా, ప్రతివాడును తన జీవితములో తన జీవితములో తన పిలుపును బట్టి విధికృతముగా చేయవలసిన కార్యములన్నియు, ఉదాహరణముగా భర్త తన భార్య బిడ్డల పోషణార్థము శ్రమించి వారిని దేవుని బయము భక్తిలో పెంచుట, భార్యబిడ్డలను కనిపెంచుటయు, రాజు, న్యాయాధిపతులు దేశమును, ప్రజలను పరిపాలించుట మొ॥నవి. దేవునిచే ఆదేశింపబడిన[11] యిట్టి కార్యములు ఐహికములును, అసంపూర్ణములైనవనియు, దోషముతో కూడినవియును, పారంపర్యములు మాత్రమే పరిశుద్ధములును పరిపూర్ణమైన కార్యములని దిగ్భ్రమ చెందించు బిరుదులుగల కార్యములుగా పరిగణించవలెననియు వారు బోధించిరి. కాబట్టి అట్టి పారంపర్యములను కల్పించుటకు హద్దు, అదుపు మరియు అంతము లేకుండెను.

మూడవదిగా, యిట్టి పారంపర్యములు మనస్సాక్షులకు అమితబాధకరమైన బిక్కుతో కూడిన భారమయ్యెను. ఎందుకనగా, పారంపర్యములన్నింటిని గైకొనుటకు సాధ్యము కాకపోయినను, అవియే దేవునికి అవసరమైన సేవాకృతములు అను అభిప్రాయము ప్రజలు కలిగియుండిరి ఇందునుబట్టి, అనేకులు గొప్ప నిరాశజెందిరి. కొందరు ఆత్మహత్య గావించుకొనిరి. ఎందుకనగా, క్రీస్తు కృపతో కూడిన ఆదరణను గురించి ఎన్నడును వారు ఏమియు వినలేదు అని గెర్సోను వ్రాయుచున్నాడు. 'సమ్మిష్టులు'[6], 'క్యానిష్టులు'[7] వ్రాతలలో యీ విధముగా మనస్సాక్షులు ఏవిధముగా కలవరపెట్టినవో మనము గమనించవచ్చును, ఎట్లనగా, వారు పారంపర్యములు వ్రాతప్రతుల పాఠములను ఒండొంటితో సరిచూచి, ఒకచోట క్రోడీకరించుచు, మనస్సాక్షులకు కొంత ఉపశమనము కలిగించ ప్రయత్నించిరేగాని, యిట్లు క్రోడీకరించుటలోనే వారు మునిగి తెలుచున్నందున, తీవ్రశోధనలలో ఓదార్పు, విశ్వాసము మొదలగు ప్రాముఖ్య విషయములను గురించిన స్వస్థముగానున్న క్రైస్తవ బోధ ఏమిటో దానిని గురించి చెప్పుటకు ఉపేక్షించిరి. దేవుని బిడ్డలలో క్రీస్తును గురించిన సరియైన జ్ఞానము కలిగియుండుటకు ప్రతిబంధకములు కలుగునంతగా యీ పారంపర్యములు సంఘములో అమిత పోరాటములు కలుగజేసినవి అని మనకంటె ముందున్న భక్తులు, విద్వాంసులు

అనేకమంది వారి అసంతృప్తిని వెల్లడించిరి. గెర్సోను[8], తదితరులు దీనిని గురించి ఎంతో మొరపెట్టిరి. అనేకములైన పారంపర్య ఆచారముల వలన మనస్సాక్షులు మిక్కిలి బాధపడినవని ఆగస్టీను కూడ తన అసమ్మతిని వెలిబుచ్చుచు, అవి అవసరమైన ఆచారములుగా ఎంచనక్కరలేదని యీ సందర్భముగా బోధించెను[9].

పారంపర్యములను గురించిన తప్పు అభిప్రాయములను బట్టి బయల్వెడలిన తప్పులను గురించిన శిక్షణ యివ్వవలసిన అత్యవసరమును బట్టియే, మా బోధకులు యింతకు ముందు చెప్పిన తప్పు సిద్ధాంతములను గురించియే చెప్పిరిగాని, మతాధికారులపైన ఉన్న ద్వేషము, తిరస్కారము వలన కాదు. విశ్వాసమును గురించిన బోధ సంఘములో తప్పనిసరిగాను, విధి కృతముగాను నొక్కి చెప్పవలెనని సువార్త అధికారికముగా చెప్పుచున్నదిగాని, ఒకడు తనంతట తానే తన స్వతముగా ఏర్పరచుకొనిన క్రియలు మూలముననే కృపను సంపాదించవచ్చునని అనుకొనినచో, పై జెప్పిన సువార్త సత్యమును గురించిన బోధ అవగాహనము కాదు.

కనుక, పైన జెప్పబడిన మానవ పారంపర్యాచారముల నవలంబించుట వలన కృపను సంపాదించలేము మరియు దేవుడు సమాధానపరచబడుడు, పాపము పరిహరింపబడదు. అందును బట్టియే, వానిని దేవుని సేవలో అవసరమైన వానినిగా చేయకూడదు. వీనికి ఆధారమగు కారణములు లేఖనముల నుండియే గైకొనగను మత్తయి 15:1-20లో, అప్పటికి వాడుకలోనున్న పారంపర్యములను శిష్యులు అనుసరించనక్కరలేదని క్రీస్తు వారిని సమర్థించుచు, “మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు” (మత్తయి 15:9) అని చెప్పెను. వ్యర్థముగా ఆరాధించుచున్నారు అని చెప్పుచున్నాడు గనుక, అవి అవసరమైనవిగా ఉండకూడదు మరియు “నోటపడునది మనుష్యుని అపవిత్రపరచదు గాని నోటనుండి వచ్చునదియే మనుష్యుని అపవిత్రపరచునని (క్రీస్తు) వారితో చెప్పెను.”[1] పౌలు కూడ రోమా 14:17లో “దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు” అని చెప్పుచున్నాడు మరియు కొలొ. 2:16లో “అన్న పానముల విషయములోనైనను, పండుగ విషయములోనైనను మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి” అని చెప్పుచున్నాడు. అ.కా. 15:10, 11లో “మన పితరులైనను మనమైనను మోయలేని కాడిని శిష్యుల మెడమీద పెట్టి మీరెందుకు దేవుని శోధించుచున్నారు? ప్రభువైన యేసు కృపచేత మనము రక్షణ పొందుదుమని నమ్ముచున్నాము గదా? అలాగే వారును రక్షణ పొందుదురు” అని పేతురు చెప్పుచున్నాడు. అదనపు బాహ్యాచారములతో, అవి మోషే వలనగాని, మరి యితరులు ఎవరి వలన ఆయనను గాని, మనస్సాక్షులను బాధింపవలదని పేతురు యిక్కడ కట్టడి చేయుచున్నాడు 1 తిమోతి 4:1-4లో ఆహార వస్తువులను, వివాహమును నిషేధించుమని బోధించు వారిని దయ్యముల బోధ అని పిలువబడుచున్నది. ఎందుకనగా అవి సువార్తకు



సంపూర్ణముగాను, సరాసరిగాను వ్యతిరేకముగానున్నది. అనగా, పాప పరిహారమును సంపాదించుకొనుటకు ఏర్పరచబడిన క్రియలు గాని, వాని అవలంబనగాని, అట్టివి అనుసరించిన వారే తప్ప తదితరులు క్రైస్తవులు కాదు అని చెప్పు బోధలన్నియు సువార్త సత్య దూరములు.

జూవీనియన్[2] వలె, మా బోధకులు కూడ శరీరమును శుష్కింపజేయుటను, క్రమ శిక్షణను నిషేధించిరి అని నిందింపబడినను, వారు వ్రాసిన గ్రంథములే ఆ యపనిందలను ఖండించినట్టు విరుద్ధమైన విషయములను బయలుపరచును. పరిశుద్ధ సిలువను గురించి శ్రమపడుటకు క్రైస్తవులెల్లప్పుడును విషయములను బయలుపరచును. పరిశుద్ధ సిలువను గురించి శ్రమపడుటకు క్రైస్తవులెల్లప్పుడును బద్ధులైయున్నారని వారెల్లప్పుడును బోధించిరి. యీ శ్రమ అభూత కల్పనమైన శరీర శుష్కణగాక, వాస్తవికమును, సత్యములైన శ్రమయైయున్నది.

ఉపవాసము మొదలగు క్రమశిక్షణా పద్ధతుల నవలంబించి, శరీరమును శుష్కింపజేసి, పాపమునకు అవకాశమివ్వకుండ ప్రతివారు జీవించుటకు బద్ధులైయున్నారని కూడ మా బోధకులు బోధింతురు గాని, అట్టి క్రియల వలన కృపను సంపాదించుకొందురని మాత్రము కాదు. ఇట్టి శరీర శుష్కణ కొన్ని ప్రత్యేక దినములకు మాత్రమే పరిమితమైయుండక, అది ఎల్లప్పుడును అభ్యాసములోను, అనుసరణలోను ఉండవలెను. క్రీస్తు యీ విషయమును గురించి లూకా 21:34లో యిట్లు చెప్పెను. “మీ హృదయములు ఒకవేళ తిండి వలనను మత్తు వలనను ఐహిక విచారముల వలనను మందముగా ఉన్నందున – మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి”. మరియు “ప్రార్థన వలనను ఉపవాసము వలననేగాని మరిదేనివలనైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను”[4]. పౌలు తన శరీరమును నలుగగొట్టి దాని లోపరచుకొనుచున్నాను5 అని చెప్పుటలో శరీరమును నలుగగొట్టుకొని నందువలన కృపను సంపాదించుకొనుటకు కాదుగాని, తన పిలుపుకు తగినట్టి క్రియలు నెరవేర్చుటకుగాను, తన శరీరమును తగిన స్థితిలో నుంచుటకు మాత్రమే. కనుక, ఉపవాసమును మేమెంత మాత్రమును అంతచులకనగా త్రోసిపుచ్చుట లేదుగాని, యీ ఉపవాసమును ప్రత్యేక దినములలో, ప్రత్యేక భోజన పదార్థములతో అది ఒక ప్రత్యేకమైన ఆరాధనగా చేయుట మేము తిరస్కరించుచున్నాము, ఎందుకనగా, యిట్టి బోధయే మనస్సాక్షులను కలవరపరచుచున్నది.

సంఘములో క్రమమును నిలువబెట్టుటకై, మేము కూడ అనేకములైన ఆచారములను, పారంపర్యములను అనుసరించుచున్నాము (మాస్ కొరకైన ఆరాదన, వివిధ ప్రార్థనా గీతములు, పండుగలు మొ॥నవి) అయినను, అట్టి బహిరంగ సూచకములైన ఆరాధనలు మనలను దేవుని యెదుట నీతిమంతులనుగా చేయవు, అవి మనస్సాక్షికి భారము కలిగించకుండ ఉండునట్లుగా ఆచరించవలెను. అనగా, సంఘమునకు కలుగకుండ వానిని విసర్జించగలిగితే, అది పాపము కాదు. అనుభవముతో వానినాచరింపవలెను. బాహ్య ఆచారములను గురించి ఆది సంఘ

పితరులు యిట్టి స్వేచ్ఛననుభవించిరి. కనుకనే, తూర్పు సంఘములో ఈష్టరు పండుగను రోమా సంఘ అలవాటుకు భిన్నమైన కాలములో ఆచరించిరి[6]. ఈ వ్యత్యాసము సంఘములో విబేధము ఏర్పరచినది అని కొందరు ఎంచగా, అట్టి ఆచారములో ఏకరూపత కొరకు చూడనవసరములేదు అని మరికొందరు హెచ్చరించిరి. "ఉపవాసము నాచరించుటలో వివిధ రీతులుగా నుండి నంత మాత్రాన అది విశ్వాసము యొక్క ఐక్యతను నాశనము చేయదు"[7] అని ఐరేన్యస్ చెప్పుచున్నాడు. మరియు, మానవ కల్పిత పద్ధతులలోని అటి& భిన్నత, క్రైస్తవ సంఘ ఐక్యతకు విరుద్ధమైనది కాదు అని Dist. 12లో చెప్పబడినది.[8] అంతేగాక, Tripartite, Book 9లో సంఘ అలవాటులలో వివిధములుగానున్న అనేకములైన ఉదాహరణములను క్రోడీకరించి, దీని ద్వారా ఉపయోగకరమైన ఒక క్రైస్తవ గమనికను గురించి ఇట్లు చెప్పెను, "పరిశుద్ధ దినములను అనుష్టాపన చేయుట అపొస్తులుల ఉద్దేశము కాదుగాని, విశ్వాసమును, ప్రేమను గురించి బోధించుటయే"[9] వారి ఉద్దేశము.

## నిబంధన XXVII సన్యాసుల ప్రతిజ్ఞలు

సన్యాసుల ప్రతిజ్ఞలను గురించి చర్చించుట[1]కంటె ముందుగా, యిప్పటి వరకు వారిని గురించి ఉన్న అభిప్రాయములేమిటో, యీ సన్యాసుల మఠములలో వారి జీవిత విధానమెట్లున్నదో, ప్రతిదినము వారు అవలంబించుచున్న ఆచారములు ఎన్ని దేవుని వాక్యమునకు మాత్రమే గాక, పోపుల చట్టములకు సహితము వ్యతిరేకముగా నున్నవో అనువానిని పరిశీలించుటతో ప్రారంభించుట ఎంతేని అవసరము. పరి. ఆగష్టీను కాలములో సన్యాసి మఠ జీవితము నిర్నిరోధకముగాను, బుద్ధిపూర్వకముగాను అవలంబించునదియైయున్నది. తరువాతి కాలములో, క్రమశిక్షణ, సిద్ధాంత నియమములు పాటించుట భ్రష్టమై, నాశనమైనప్పుడు, యీ సన్యాసుల ప్రతిజ్ఞలు అనునవి కల్పించబడి, బంధీ గృహములో నున్నవారివలె నీ ప్రతిజ్ఞలను అమలుజరుపుట ద్వారా క్రమశిక్షణను తిరిగి నెలకొల్పుటకు ప్రయత్నము గావించబడెను[1].

సన్యాసుల ప్రతిజ్ఞలతోపాటు, వివిధములైన యితర[3] ఆదేశములు విధించబడెను. అనేక మందికి యుక్తవయసు రాకపూర్వమే, వారిపై యిట్టి శృంఖలములు, బరువు భారములు మోపబడెను.

అనేకమంది చిన్నవయసులో కాకపోయినను, వాని[5] సాధక బాధకములను, బలాబలములను తెలిసికొనకుండగానే, యీ సన్యాసి జీవితములో ప్రవేశించిరి. ఈ విధముగా6, యిట్టి బంధకములలో చిక్కుకుపోయిన వారిని విడుదల చేయవచ్చునని పోపుల దగ్గర నుండి చట్టములు, ఆదేశములు జారీయైనను, వారు ఆ జీవితములోనే యుండవలెనని వారిని ఒత్తిడిగా నిర్బంధ పెట్టిరి[3]. ఇది స్త్రీల మఠములలో మరీ కఠినముగా నుండెను. స్త్రీ అబల గనుక,



వారి పక్షముగా కొంత సడలింపు చూపుట యుక్తమైయుండిన కొందరు బాల బాలికలను[8], వారి మనుగడ గడచుటకైనను అనుకూలముగా నుండునని వారిని యీ సన్యాసుల మఠములలోనికి బలవంతముగా నెట్టిరి, వారి యెడల కూడ యీ కఠినమైన మఠ సంబంధమైన శిక్షనను విధించుటను గురించి చాలమంది భక్తిపరులు పూర్వకాలమందు బహుగా వ్యాకులపడిరి. ఇట్టి ఏర్పాటులనుబట్టి, ఎట్టి దురంతములు, ఎట్టి భారమైన మనస్సాక్షులు బయల్వెడలినవో, వారు చూచి యుండవలసినది. అంత ప్రాముఖ్యమైన విషయములో సహా, సంఘ[9] చట్టములను సునిశితముగ పాటించలేదని అనేకులు నిందించిరి. దానితోపాటుగా, సన్యాసులు ప్రతిజ్ఞలు గొప్ప ప్రాముఖ్యత[10] లోనికి వచ్చినవి గనుక, అంత విద్యావంతులుకాని సన్యాసులు సహా దీని విషయమై సంతృప్తి వ్యక్తము చేసిరి.

సన్యాసి ప్రతిజ్ఞలు బాప్తిస్మముతో సమానమని[11] వారు వాదించిరి మరియు సన్యాసి జీవితము వలన ఒక పాప క్షమాపణను సంపాదించుకొనవచ్చును మరియు దేవుని యెదుట నీతిమత్వమును సంపాదించుకొనవచ్చును అనియు వాదించిరి[4]. దీనికంటె మరీ ఎక్కువైనదిగా, సన్యాసి వ్రత జీవితము లన నీతిమత్వమును[12], దైవభక్తిని సంపాదించుకొనుట మాత్రమేగాక, యీ సన్యాసివలె జీవితము వలన సువార్తలో నిమిడియున్న ఆదేశములు, సలహాలు ఆచరించినట్లే ననియు వార దీనికి చేర్చిరి5. కనుక, సన్యాసుల ప్రతిజ్ఞలను బాప్తిస్మముకంటె[13] ఎక్కువగాను, ఉన్నతమైనవిగాను ఉన్నవని పొగిడిరి. దేవునిచే జీవితములో ఏర్పరచబడిన వివిధ అధికారములు వివిధ బాధ్యతలకంటె, సన్యాసి వ్రతజీవితము వలన ఎక్కువ యోగ్యత, అర్హత సంపాదించుకొన వచ్చుననియు వారు వాదించిరి. అది సంఘకాపరి బాధ్యత గాని, బోధకుని బాధ్యతగాని, పరిపాలకుడు. రాజు, ప్రభువు మొదలగు ఏ బాధ్యతలైనను సరే – వీటన్నింటిలోను, దేవుని వాక్యమును, ఆదేశమును బట్టి అనుగ్రహించబడిన ఆధ్యాత్మిక జీవితము లేకుండ జీవింతురు' అనియు చెప్పిరి. ఈ విషయములలో దేనిని కాదనుటకు వీలులేదు. ఎందుకనగా, అవి వారి స్వంత గ్రంధములలోనే కనుగొనగలము, కనుగొననగును.

అంతేగాక, యిట్టి సన్యాసి వ్రత జీవితములోనికి బలవంతముగా లాగబడి బంధింపబడినవారు, క్రీస్తును గురించి ఏమియు నేర్చుకొనరు. పూర్వకాలములో, సన్యాసుల మఠములు, పరిశుద్ధ లేఖనమునకు సంబంధించిన ప్రాఠశాలలను, యితర విద్యాబోధనా సంస్థలను నడిపించిరి. యవి క్రైస్తవ సంఘమునకు లాభదాయకముగ నుండెడివి, ఎందుకనగా, సంఘకాపరులు, బిషప్పులు యీ సన్యాసుల మఠముల నుండియే తీసికొనబడెడివారు. కాని యిప్పుడు యీ పద్ధతి మారి తలక్రిందులైనది. పూర్వకాలమునందు ప్రజలు లేఖనములు నేర్చుకొనుటకై సమావేశమ సన్యాసి వ్రత జీవితమును ఆమోదించి ఎంచుకొని అప్పుడు యిష్టమున్నవారు సన్యాసి వ్రత జీవితము నవలంబించెడివారు, కాని యిప్పుడైతే యీ సన్యాసి

వ్రత జీవితము వలన దేవుని కృపను, నీతిమత్వమును, దేవుని సన్నిధిని సంపాదించుకొనవచ్చునని యెంచి, అందులకై దానిని స్వీకరించిరి. ఆ జీవితము వాస్తవముగా పరిపూర్ణదశయనియు, దేవుడు స్థాపించిన యితర జీవిత దశలన్నిటికంటె, యిది మిన్నయైనదనియు ఎంచబడెను. ఇది యంతయు ఉన్నదున్నట్లుగా, వాస్తవము చెప్పుచున్నాము, ఎందుకనగా, మా బోధకులు, మా అభిషిక్త బోధకులు చెప్పునదంతయు ప్రజలు సరిగా గ్రహించి అర్థము చేసికొని వాస్తవ విషయములు తెలిసికొనగలందులకు యిట్లు చెప్పవలసి వచ్చెను.

ఒక విషయము చెప్పవలెనంటే, వివాహము చేసికొనవలెనని యిష్టపడువారందరు, అనగా బ్రహ్మచర్యమును అనుసరించలేని వారందరు, వివాహము చేసికొనుటకు శక్తి, అధికారము, ఆధికృత కలిగియున్నారనియు, ప్రతిజ్ఞలు దేవుని ఆదేశమును, ఆయన ఆజ్ఞను కొట్టివేయలేవనియు మాలో బోధించబడెను. 1 కొరింథీ 7:2లోని దేవుని యాజ్ఞ ఇట్లు చెప్పుచున్నది. "అయినను, జారత్వము జరుగుచున్నందున ప్రతివానికి స్వభార్య యుండవలెను, ప్రతీ స్త్రీకి స్వభర్త యుండవలెను." దేవుని యాజ్ఞ ఒక్కటే మనలనిట్లు నిర్బంధించుట కాదుగాని, ఎవరైనను దేవుని ప్రత్యేకమైన క్రియను బట్టి క్రమము ప్రతివారిని వివాహము చేసికొనుటకు నడిపించబడవలసినది. ఆది 2:18లో నున్న దేవుడు తానే చెప్పిన తన మాటలను బట్టియేనిది విదితమగును. "నరుడు ఒంటరిగానుండుట మంచిదికాదు, వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదును".

దీనికేమైనా అభ్యంతరముండగలదా? ఒకడు యీ ప్రతిజ్ఞలను, విధికృత బాధ్యతలను ఎంత గొప్పగా కొనియాడినను, దేవుని ఆజ్ఞను రద్దుచేయుట వీటికి అసాధ్యమైన విషయము. పోపు ఆజ్ఞలకు వ్యతిరేకముగా చేయు ప్రతిజ్ఞలన్నియు వానిని నెరవేర్చుటకు ఎవనిని బాధ్యునిగా చేయవు అని విద్వాంసులు చెప్పుచున్నారు9. అట్లయితే, అవి దేవుని ఆజ్ఞకే విరుద్ధముగానున్నచో, యిక అప్పుడు వానిశక్తి, వానిచే బంధింపబడుట, వాని చట్టసమ్మతము, మరెంత బలహీనముగా నుండును!

ఒక ప్రతిజ్ఞను నెరవేర్చవలెనని ఒకనిని బద్ధునిగా చేయు దానిని నిర్మూలము చేయుటకు తగిన కారణములు లేకపోయినట్లైతే, మానవులను అట్టి నిర్బంధములనుండి పోపులు విడుదల చేయకపోయెడివారే. ఎందుకనగా, దేవుని చట్టప్రకారముగా విధించబడిన నిర్బందముల నుండి విడుదల చేయుటకు ఏ మానవునికి కూడ అధికారము లేదు. కనుక, యిట్టి నిర్బంధములకు కొంత సడలింపు కలిగించవలెనని బాగుగా ఎరిగినవారై, శపథ ప్రభావమును రద్దుచేయు శాసనములను పోపులు తరచుగా జారీ చేసిరి. ఆ విధముగా, ఏరగాన్ (Aragon) రాజు విషయములోను, యింక యితరులు అనేకమంది విషయములోను కూడ అట్లు చేసిరి[8]. ఇహ సంబంధమైన అక్కరలను బట్టియే శపథ ప్రభావమును, దానిని అమలు జరుపవలసిన



నిర్బంధమును రద్దుచేయు శాసనములు యివ్వగలిగినచో, మానవులయొక్క ఆత్మ అక్కరలను దీర్చుటకు యింకెన్ని శాసనములు యిచ్చియుండవలెను.

ఏదేని ఒక ప్రతిజ్ఞ క్రమపద్ధతిలో ఉన్నదో లేదోయని పూర్తిగా నిర్ధారణ చేయకుండగనే, వపథములు తప్పనిసరిగా అమలు జరుపవలెనని మా ప్రద్యర్థులు ఎందుకంట బలముగా నొక్కి చెప్పుచున్నారు? ఎందుకనగా, ఏ ప్రతిజ్ఞయైనను నిర్బంధముగా కాకను, బుద్ధి పూర్వకముగాను, మానవ సాధ్యాసాధ్యములనుబట్టి పూనవలెను[9]. అయినను, పరిపూర్ణ బ్రహ్మచర్యము నవలంబించుట మానవశక్తి సమర్థతలలో ఎంత వరకు సాధ్యపడునో అందరికిని తెలిసినదే, మరియు స్త్రీలలోనైనను, పురుషులోనైనను, యీ విషయము పూర్తిగా లోచించి, ఆపైని, వారి యిష్టప్రకారముగా అట్టి ప్రతిజ్ఞలు చేసినవారి సంఖ్య అతి స్వల్పము, లేక అసలే లేదనవచ్చును. వారి సరియైన తీర్మాణమునకు రాకపూర్వమే సన్యాసులు ప్రతిజ్ఞలు చేయునట్లుగా వారు ఒత్తిడి చేయబడిరి. కొన్నిసార్లు వారు బలాత్కారము చేయబడిరి. కాబట్టి, యీ ప్రతిజ్ఞలను అమలుపరచు నిర్బంధమును గురించి అంత తొందరపడి నొక్కిచెప్పి వాదించకూడదు. ఎందుకనగా, ఆ ప్రత్యేక ప్రతిజ్ఞయొక్క లక్షణములు స్వభావమును బట్టియే దానిని పరిశీలించి దీర్ఘముగా నాలోచించి సలహాపొందిన తరువాతనే దానినమలు పరచు బాధ్యత నవలంబించవలెను.

పదిహేను సంవత్సరముల వయసు రాకపూర్వమే చేసిన యిట్టి ప్రతిజ్ఞలను అనేకములైన సంఘ చట్టములు, పోపుల అధికారపూర్వకమైన ఆదేశములు రద్దుచేయుచున్నవి[1]. ఒకని యావద్భావి జీవితమును, దాని క్రమమును యీ వయసుకు ముందే నిశ్చయించుకొనుటకు ఎవరిని చాలినంత అవగాహనము ఉండదని వారి యభిప్రాయము. మరియొక సంఘ చట్టమును బట్టి, ఒకని వయసు పదునెనిమిదవ సంవత్సరమునకు ముందుగా యిట్టి సన్యాసుల ప్రతిజ్ఞలు తీసికొనకూడదని మానవ బలహీన కాలపరిమితిని పొడిగించిరి[2]. అనేకమంది సన్యాసులు యిట్టి వయసు రాకపూర్వమే, వారి శైశవ దశలోనే సన్యాసాశ్రమములలో రపవేశించిరి గనుక, పై జెప్పబడిన చట్టమును బట్టి సన్యాసులనేకులు సన్యాసుల మఠములను వదలిపెట్టి బయటకు వచ్చుటకు సాకు దొరికెను, కారణమేర్పడెను.

చివరగా, సన్యాసుల ప్రతిజ్ఞల సంబంధమును త్రెంచుకొని వానిని భగ్నము చేయుట ఒకవేళ నిందార్వమైనప్పటికిని, అట్టి ప్రతిజ్ఞలకు మారుగా వివాహమాడిన వారి వివాహములు రద్దు చేయకూడదు. పరి. ఆగస్టీను వ్రాసిన Nuptiarum, Question 27, Chapter 1లోవి అట్టి వివాహమును రద్దు చేయకూడదని చెప్పుచున్నాడు[3]. తరువాతి కాలములో కొందరు ఆగష్టీనుతో ఏకీభవించకపోయినను, ఆగష్టీను మాత్రము క్రైస్తవ సంఘములో ఆలోచింపదగినటువంటి ప్రమాణికము గలవాడు కాదు.

వివాహమును గురించిన దేవుని ఆజ్ఞ అనేకులను సన్యాసుల ప్రతిజ్ఞల నుండి విడుదల చేసినప్పటికిని, సన్యాసుల ప్రతిజ్ఞలు యీ సందర్భములో ఎందుకు నిరర్థకములును వట్టివియునై పోయినవో అను విషయమును గురించి మా అభిషిక్త బోధకులు మరికొన్ని కారణములు చెప్పుచున్నారు. అనగా, దేవుని కృపను, నీతిమత్త్వమును పొందుటకు దేవుని ఆజ్ఞతోను, ఆయన అధికారముతోను నిమిత్తము లేకుండగనే, మానవులచే కల్పించబడి, వారే నియమించుకొనిన మానవ నిర్మిత పద్ధతులన్నియు, అనగా నిదియే దేవునికగు సంపూర్ణసేవ అని వారిచే చెప్పబడుచున్నదంతయు దేవునికిని, పరిశుద్ధ సువార్తకును, దేవుని ఆజ్ఞకును విరుద్ధమైనవి. కాబట్టి, మత్తయి 15:9లో క్రీస్తు తానే యిట్లు చెప్పుచున్నాడు. "...మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు." పరి.పౌలు కూడ ప్రతి స్థలములో కూడ చెప్పుచున్నాడు – నీతి కొరకు మానవ కల్పిత పద్ధతులలో వెదకినందువలన అది రాదుగాని, దేవుని దృష్టిలో నీతి, దైవత్వము, దేవుని అద్వితీయ కుమారుడైన క్రీస్తును బట్టి యే దేవుడు మనలను ఆయన కృపలోనికి చేర్చుకొనునని నమ్మి విశ్వసించినప్పుడే ఆ నీతిమత్త్వము మనకు అనుగ్రహించబడునని చెప్పుచున్నాడు.

సన్యాసులు, వారే తమ స్వంతముగా కల్పించుచున్న ఆధ్యాత్మిక జీవిత పద్ధతులను బట్టియే పాప పరిహారము కలిగి దేవుని కృపను, నీతిని పొందుచున్నారని వారు స్పష్టముగా బోధించి ప్రకటించుచున్నారు[4]. ఇది, క్రీస్తు కృపయొక్క మహిమ గౌరవములను హీనపరచుటయును, విశ్వాసముయొక్క నీతిమత్త్వమును నిరాకరించుటయుగాక మరింకేమిటి? కనుక, మామూలుగా చేయు ప్రతిజ్ఞలన్నియు, అక్రమమైనవియు, దేవుని కర్పించు కృత్రిమమైన సేవయునైయున్నవి. కనుక, అవి బాధ్యునిగా చేయు నిర్బంధములు కాదు, ఎందుకనగా, దేవుని ఆజ్ఞకు ప్రతికూలముగా చేయబడిన ప్రతి ప్రతిజ్ఞయు పనికిరానిదైయుండును. ప్రమాణమైనను, పాపము చేయుటకు నడిపించకూడదు అని సంఘ చట్టములు కూడ చెప్పుచున్నవి5.

పరి.పౌలు గలతీ 5:4లో "మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడు వారెవరో వారు క్రీస్తులోనుండి బొత్తుగా వేరుచేయబడియున్నారు. కృపలోనుండి తొలగిపోయియున్నారు" అని చెప్పుచున్నాడు. అదే విధముగా ఎవరైతే సన్యాసుల ప్రతిజ్ఞల వలన నీతిమంతులుగా తీర్చబడుదురని తలంతురో, వారు క్రీస్తులో నుండి బొత్తుగా వేరుపరచబడియున్నారు, దేవుని కృపలో నుండి తొలగిపోయియున్నారు, ఎందుకనగా, క్రీస్తే మనలను నీతిమంతులనుగా చేయును గనుక, క్రీస్తుకున్న గౌరవమును వారు అపహరించి దానిని వారి సన్యాసి వ్రత జీవితమునకును, వారి ప్రతిజ్ఞలకును ఆరోపించుకొనుచున్నారు.

వారి సన్యాసి వ్రత జీవితము ద్వారాను, వారి ప్రతిజ్ఞలు, వారి ఆచరణలో ద్వారాను,



వారు నీతిమంతులుగా తీర్చబడి పాప పరిహారము సంపాదించుకొనిరని యీ సన్యాసులు బోధించి ప్రకటించిరను విషయము ఎవరును కాదనలేరు. వారు ఆయుక్తమైన, అసంగతమైన మరియొక ఆధిక్యతను కూడ కల్పించుకొనిరి, అదేదనగా, వారి సత్క్రియలు యితరులకు కూడ అన్వయించవచ్చుననునది. ఈ సందర్భముగా వారిని ఆక్షేపించి, దూషించుటకై, వారి యిట్టి ఆధిక్యతలన్నియు లెక్కించగలిగినచో, వాటన్నింటిని గురించి సన్యాసులు తమకు తామే సిగ్గుపడి, అవి ఎన్నడును జరిగియుండకపోయిన యెడల బాగుండెడెది అని వారే అనుకొందురు. దీనితో పాలుగా, వారు యిట్లు కల్పించిన యీ సన్యాసి వ్రత జీవితములోనున్న ఆధ్యాత్మిక జీవితమే క్రైస్తవ పరిపూర్ణమైన జీవితమని నమ్మునట్లు ప్రజలను ఉద్రేకపరచుచుండిరి6. నీతిమత్త్వమును సంపాదించుటకుగాను, వాస్తవముగ యిది మానవ క్రియలను ఉన్నతస్థాయికి పైకెత్తి ప్రశంసించుటయే. దేవుని ఆజ్ఞతో నిమిత్తము లేకుండగనే, మానవ కల్పిత పద్ధతులే దేవుని యెదుట మానవులను మంచివారినిగాను, నీతిమంతులనుగాను చేయునని బోధించుట క్రైస్తవ సంఘములో అతి ఘోరమైన నేరము. క్రైస్తవ సంఘములో అన్నింటికంటె విశ్వాసముతో కూడిన నీతిమత్త్వమే మిన్నయని చెప్పుటకు మారుగా, సిగ్గులేని, విచిత్రము విడ్డూరమైన దూతలకు సంబంధించిన ఆత్మ సంబంధమైన జీవితమును మాయా ప్రయోగముచే కన్నులు మిరుమిట్లు గొలుపునట్లు చేయు సన్యాసులు చేయు ప్రతిజ్ఞలైన దారిద్ర్యము పవిత్రత, విధేయతకు కట్టుబడియుండును అనునది, విశ్వాసాయుతమైన నీతిమత్త్వమును మరుగుపరచుచున్నది.

అంతేగాక, సన్యాసివ్రత జీవితమే పరిపూర్ణ దశయందున్న జీవితమని చెప్పుట వలన, దేవుని యాజ్ఞలు, మరియు యదార్థమైనట్టియు, సత్యమైనట్టియు దేవుని సేవ మరుగుపరచబడుచున్నది. ఎందుకనగా, క్రైస్తవ పరిపూర్ణత యీ దిగువ వివరించబడినట్లుగ ఉండును. అందు నిమిత్తము కృప కనికరముల గల దేవుడు మనకున్నాడని నిష్కపటమగు నమ్మకము, ప్రగాఢ విశ్వాసము కలిగియుండుట. మరియు మనకు అవసరమున్న వానికొరకు దేవునిని వేడుకొనవచ్చును, అట్లు వేడుకొనవలెను, ప్రార్థించవలెను మరియు జీవితములో మనకివ్వబడిన పిలుపునుబట్టి, మనకున్న బాధ్యతలలో దేవుని దగ్గర నుండి సహాయము కొరకు నిరీక్షణతో ఎదురు చూచెదము, మరియు యీ లోపుగా, మన పిలుపుకు తగినట్లుగా జీవించుచు, యితరుల కొరకు సత్క్రియలు చేయుచుందుము. నిజమైన పరిపూర్ణతయు, దేవునికి సరియైన సేవయు వీనిలోనే ఉన్నదిగాని, యితరులిచ్చు దానములు లేదా, భిక్షముపై సంపూర్ణముగా ఆధారపడియుండు సన్యాసి జీవితముపై కాదు, లేక సన్యాసులు వేసుకొను నల్లరంగు లేక బూడిద రంగు ముసుగు మొదలగు వానిలో కాదు. కాని, బ్రహ్మచర్యమును అన్నింటికంటె మిన్నగా పొగడుచున్నందున,సామాన్య రపజలు సన్యాసి వ్రత జీవితమును గురించి మిక్కిలి తప్పు అభిప్రాయములు కలిగియున్నారు, ఎందుకనగా, వారు వైవాహితులు గనుక, వారి

మనస్సాక్షులు చాల కలవరపడి, కలత చెందినవి. ఈ భిక్షువులైన సన్యాసులే పరిపూర్ణులు అని సామాన్య ప్రజలు వినినప్పుడు, వారికున్న ఆస్తిపాస్తులను ఉంచుకొని వ్యాపారము చేయుచు పాపముతో జీవించగలరా యను సందిగ్ధావస్థలో వారు పడిపోయిరి. పగ తీర్చుకొనకూడదు అని చెప్పినది వట్టి సలహా[7] మాత్రమేనని ప్రజలు వినినప్పుడు, వారి ఉద్యోగ పరిధికి ఆవల పగతీర్చుకొనుట పాపము కాదని కొందరనుకొనుట సహజము. తప్పుచేసిన వారికి కక్ష సాధించుట గవర్నమెంటులో సహితము క్రైస్తవులకు ఎన్నటికిని పనికిరాదు అని మరికొందరు తలంచుదురు.

తమ ఉద్యోగములను, భార్య పిల్లలను విడనాడి, సన్యాసుల మఠములో ఆశ్రయము తీసికొనిన దృష్టాంతము లనేకములును కలవు. ఇది యీ సాదారణ సామాన్య జీవితముకంటె దేవుని కిష్టమైన మరియొక జీవిత విధానమును చేపట్టి, యీ ప్రపంచము నుండి వేరైపోవుటయని వారు చెప్పుదురు. అనగా, వారు దేవుని ఆజ్ఞ ప్రకారముగా ఏర్పరచబడిన జీవిత విధానము నవలంబించుట ద్వారానేగాని, మానవునిచే కల్పించబడిన ఆజ్ఞల ప్రకారమే జీవితము నవలంబించుట ద్వారా దేవుని సేవించలేరని వారు గ్రహించలేకపోవుచున్నారు. అదియే సరియైన పరిపూర్ణ జీవితదశ యనియు, అది దేవుని ఆజ్ఞపై ఆధారపడియున్నదనియు, దేవుని ఆదేశము ఆధారముగా లేని జీవితము మిక్కిలి అపాయకరమైన జీవితమనియు వారెరుగరు. అట్టి విషయములను గురించి ప్రజలకు సరియైన హితోబధ చేయుట అవసరము.

పూర్వకాలములో, సన్యాసులు చేసిన యీ తప్పును గెర్సోను ఖండించి, అనగా పరిపూర్ణ జీవితమును గురంచి, సన్యాసి జీవితమే పరిపూర్ణ జీవితము అనుబోధ తన కాలములోనే కల్పించబడెనని సూచించెను[8].

కాబట్టి, సన్యాసులు ప్రతిజ్ఞలు అనేకములైన, అపవిత్రములైన (దేవుని లేని) ఉద్దేశములు, తప్పులతో మిళితమై యున్నది. అవి మానవులు నీతిమంతునిగా చేసి దేవుని యెదుట నిలువ బెట్టుననియు, అవి క్రైస్తవ పరిపూర్ణతయై యున్నవనియు, అవి సౌవార్తిక సలహాలు, ఆదేశములు నెరవేర్చుటకు సాధనములనియు, అవి ప్రతి క్రైస్తవుడు విధికృతముగా చేయవలసిన అత్యాసక్త సత్క్రియలు[9] – యివి దేవుని కొరకు మనము చేయబద్దులమైయుండనక్కరలేనవి – చేయుటకు వీలు కలిగించుననియు బోధించునవియైయున్నవి. ఇవన్నియు కూడ తప్పుడు పనులును, పనికిరానివియు, మానవ కల్పితములైయున్నవి గనుక, యీ సన్యాసులు ప్రతిజ్ఞలు అన్నియు నిషేధింపదగినవియు, ఏమియు విలువలేనివియునై యున్నవి.



# నిబంధన - XXVIII బిషప్పుల అధికారము

గల కాలములో బిషప్పుల అధికారమును గురించి అనేకములైన వివిధ విషయములు వ్రాయబడెను. కాని కొందరు అయుక్తమైన రీతిని యీ బిషప్పుల అధికారమును ఐహిక అధికారములో తికమకము చేసిరి. ఇట్టి అనాలోచితమైన గందరగోళము వలన భయంకరమైన యుద్ధములనేకములు కలకలములు, విప్లవములు సంభవించెను. ఎందుకనగా, క్రీస్తే వారికి యధికారము నిచ్చెనను సాకు క్రింద నూతన ఆరాదనా పద్ధతులను ప్రవేశపెట్టుట మాత్రమేగాక, పోపుగాని, బిషప్పుగాని పరిష్కరించుటకే నిలిపియుంచు విషయముల వలన మనస్సాక్షులను బాధపెట్టుటయు వెలివేయు అధికారమును అక్రమ బల ప్రయోగముతో ఉపయోగించుటయు మాత్రమేగాక, వారి యిష్టానుసారముగ రాజులను, చక్రవర్తులను సింహాసన మెక్కించుట, వారిని పదభ్రష్టులను చేయుటలో కూడ వారి యధికారమును ఉపయోగించిరి. అట్టి దౌర్జన్యము క్రైస్తవ ప్రపంచములోనున్న విద్వాంసులు, భక్తిపరులైన వారి వలన బహుకాలము క్రిందటనే ఖండించబడెను. అందును బట్టి, మా బోధకులు మనస్సాక్షులను శాంతింపజేయుటకు గాను ఆధ్యాత్మిక అధికారమునకు, లౌకిక అధికారమునకు, అనగా, కత్తికి, ఆధికృతకు, అధికారములను గౌరవించ దేవుడు భూమి మీద అనుగ్రహించిన దేవుని గొప్ప వరములు యీ రెండు అధికృతలే గనుక, వానిని భయభక్తులతో చూడవలెనని మా బోధకులు బోధించిరి.

సువార్త ప్రకారముగ, తాళపు చెవుల వలని అధికారము, లేక బిషప్పుల అధికారము, సువార్త ప్రకటించుటకును, పాపములు క్షమించుటకును, మరియు వానిని నిలిపియుంచుటకును, మరియు సంస్కారములు ఆచరించి పంచిపెట్టుటకును ఆయన దేవుని అధికారము, దేవుని ఆదేశములై యున్నదని మా బోధకులు దృఢపరచుచున్నారు. ఎందుకనగా, క్రీస్తు అపోస్తులులను యీ యాజ్ఞతో పంపినాడు. "తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని మరల వారితో చెప్పెను. ఆయన యీ మాట చెప్పి వానిమీద ఊది – పరిశుద్ధాత్మను పొందుడి. మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును, ఎవరి పాపములు మీరు నిలిచియుండనిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను" (యోహాను 20:21-23).

ఈ తాళపు చెవుల అధికారము లేక బిషప్పుల అధికారము దేవుని వాక్యమును బోధించుటకును, ప్రకటించుటకును, సంస్కారము లాచరించుటకును వినియోగించబడెను (ఒక్కొక్కరికి కావచ్చును లేదా అనేకులను కావచ్చును, అది వ్యక్తిగత పిలుపుపై ఆధారపడియుండును). ఈ రీతిగా శరీర సంబందమైనవిగాక, నిత్యమైన వరములును యివ్వబడెను. అనగా, నిత్యమైన నీతిమత్వము, పరిశుద్ధాత్మ మరియు నిత్యజీవము అనునవి. ఈ వరములు సువార్త బోధించుట ద్వారాను, సంస్కారములు ఆచరించుట ద్వారానే తప్ప

వేరు విధముగా పొందుటకు వీలులేదు, ఎందుకనగా పరి.పౌలు "నమ్ము ప్రతివానికి రక్షణ కలుగజేయుటకు సువార్త దేవుని శక్తియైయున్నది" అని చెప్పుచున్నాడు. క్రైస్తవ సంఘముయొక్క అధికారము లేక బిషప్పుల యధాకారము యీ నిత్యవరములను అనుగ్రహించునను గనుక, అదియును సువార్తను ప్రకటించుట ద్వారా జరుగును గనుక అది గవర్నమెంటుతోగాని, ఔహిక అధికారులతో గాని జోక్యము కలిగించుకొనదు. ఔహిక అధికారముకు సంబంధించిన విషయములు పూర్తిగా సువార్త విషయములకు వేరైయున్నవి. ఔహికాధికారము ఆత్మను కాపాడలేదు గాని, ఖడ్గముతోను, శారీరక శిక్షలతోను యితరుల శక్తినుండి దేహమును, వస్తువులను కాపాడును.

కాబట్టి, యీ రెండు విధములైన అదికారములను, అనగా, ఆత్మ సంబంధమైనది, ఈ లోక సంబంధమేనది, ఒకదానితో ఒకటి కలుపకూడదు, వానిని తారుమారు చేయకూడదు, ఎందుకనగా, ఆత్మ సంబంధమైన అధికారము సువార్త ప్రకటించుట, సంస్కారములు ఆచరించుట అను ఆదేశము పొందియున్నది. కనుక, అది మరియొక అధికారముపై దండెత్తకూడదు, రాజులను సింహాసనాసీనులనుగా చేయుటగాని, వారిని పదభ్రష్టులనుగా చేయుటగాని చేయకూడదు. ఐహిక చట్టములను కొట్టివేయకూడదు, గవర్నమెంటుకు విధేయత చూపవలసిన నియమమును కప్పిపుచ్చి కాదనకూడదు, ప్రాపంచిక విషయములను గురించిన చట్టములను ప్రవేశపెట్టకూడదు, ఐహికాధికారులకు అధికార పూర్వకముగా అట్టివి శాసించకూడదు. "నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు" అనియు, "మీమీద తీర్పరిగా నైనను పంచి పెట్టువానిగానైనను నన్నెవడు నియమించెను?" అనియు (క్రీస్తు చెప్పెను. పౌలు కూడ ఫిలిప్పీ 3:20లో "మన పౌరస్థితి పరలోకము నందున్నది" అనియు, 2 కొరి. 10:4, 5లో "మా యుద్ధోప కరణములు శరీర సంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయ జాలిన బలము కలవైయున్నవి. మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చేరపట్టి" అనియు చెప్పుచున్నాడు.

అందును బట్టి, మా బోధకులు యీ రెండు అధికారములకు సంబంధించిన విధులను వేరుపరచును. యివి భూమిపై దేవుని మహాగొప్ప వరములుగా గౌరవించవలెనని చెప్పుచున్నాడు.

ఎక్కడైనను, బిషప్పులు ఔషిక అధికారము కలిగి ఖడ్గము ధరించినట్లైతే, అట్టిది దేవుని వలన బిషప్పులుగా పొందిన అధికారము కాక, రోమన్ చక్రవర్తులు, రాజులు వారి భూముల అజమాయిషి చూచుటకై సార్వభౌమ అధికారమును బట్టి మానవరీతిగా వారికి అనుగ్రహించబడిన అధికారమైయున్నది. ఈ యధికారమునకు సువార్త సంబంధమైన బాధ్యతలతో ఏవిధమైన పొత్తు, సంబంధము లేదు.



కాబట్టి, వైలాజ్ఞ ప్రకారము బిషప్పు అనుగ్రహవేశా బాధ్యత ఏమనగా - సువార్త బోధించుట, పాపములు క్షమించుట, సిద్ధాంతమును విమర్శించి సువార్తకు విమర్శించి సువార్తకు విరుద్ధముగానున్న సిద్ధాంతమును ఖండించుట, దుష్ప్రవర్తన గల వారిని సంఘము నుండి వదలివేయుటయునైయున్నది. ఇదంతయు కూడ మానవ అధికారమును బట్టి కాదుగాని, దేవుని వాక్యమును బట్టియే చేయవలెను. ఇందును బట్టియే క్రీస్తు లూక 10:16లో చెప్పినట్లు, "మీమాట వినువాడు నా మాట వినుడు" అను దానిని బట్టి, ప్యారిషు గురువులు, సంఘములు బిషప్పులు విధికృతముగా విధేయులై యుండవలెను. దీనికిమారుగా, వారు సువార్తకు ప్రతికూలముగా నుండు దానిని బోధించినను, లేక ప్రవేశపెట్టినను, లేక స్థాపించినను, అట్టి విషయములలో మనము వారికి విధేయులమై యుండనక్కరలేదని చెప్పు దేవుని యాజ్ఞ మనకున్నది, అదెట్లనగా, క్రీస్తు మత్తయి 7:15లో "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి" అని చెప్పుచున్నాడు. పరి.పౌలు కూడ తలగీ. 1:8లో "మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక" అనియు, మరియు 2 కొరింథీ 13:8లో "మేము సత్యమునకు వ్యతిరేకముగా ఏమియు చేయనేరముగాని సత్యము నిమిత్తమే సమస్తమును చేయుచున్నాము" అనియు చెప్పుచున్నాడు. మరియు, "పడద్రోయుటకు గాక, మిమ్మును కట్టుటకే ప్రభువు నాకు అనుగ్రహించిన అధికారము" అనియు చెప్పుచున్నాడు. Part II, Question 7, in the Chapters "Socerdotes" and "Oves" లో చెప్పబడినట్లుగా, సంఘ చట్టము కూడ యీ నియమమునే పాటించుచున్నది.

Petilian వ్రాసిన ఉత్తరములకు ప్రత్యుత్తరముగా, ఆగస్టీను కూడ క్రమ పద్ధతిగా ఎన్నికైన బిషప్పులు సహితము తప్పుచేసిన యెడల, పరిశుద్ధ లేఖనములకు విరుద్ధముగా బోధించినను, ఆదేశములిచ్చినను, ఎవరును అట్టి వారికి లోబడనక్కరలేదని వ్రాయుచున్నాడు.

ఇతర విషయములలో బిషప్పులకు ఏ విదమైన అధికారము, యీ యధికారము అమలులోనున్న ప్రాంతము ఉన్నప్పటికిని (ఉదా॥ వివాహ సంబంధమైన విషయములలోను, దశమ భాగమిచ్చు విషయములోను). యివి మానవ ఆధిక్యతను సౌజన్యమును బట్టియే కలిగియున్నాడు. కాని, అట్టి విధులను నిర్వర్తించుటకు బిషప్పులు అశ్రద్ధగా నున్నచో, సమాధానము నెలకొల్పుటకును, వైషమ్యములు, కల్లోలములు ఆపి, తన ప్రజలకు వారి రాష్ట్రములో న్యాయము జరిగించగలందులకును, వారికి యిష్టమున్నను, లేకపోయినను, ప్రిన్సులు జోక్యము కలిగించుకొన బద్ధులైయున్నారు.

వీనితోపాటు, అభిషిక్తుల వివిధ మతోద్యోగములు, పండుగ దినములు, భోజన పదార్థములు నియమములను గురించిన నియమములు, సంఘములో వివిధ ఆచారములను

ప్రవేశపెట్టుట అనువానిలో బిషప్పులకు అధికారమున్నదా యనునది వివాదాంశమై యున్నది. బిషప్పులకు యీ యధికారమున్నదని చెప్పువారు. యోహాను 16:12, 13లో క్రీస్తు చెప్పిన మాటలను పేర్కొనుచున్నారు. – "నేను మీతో చెప్పవలసినవి యిక అనేక సంగతులను కలవుగాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే, ఆయన, అనగా, సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్యమంతయు గ్రహించునట్లు (సర్వసత్యములోకి, foot note) ఆయన మిమ్మును నడిపించును". వారు అ.కా. 15:20, 29లో ఉన్న "రక్తమును, గొంతు పిసికి చంపిన దానిని విసర్జింపవలెను" అని చెప్పిన మాటలను పేర్కొనుచున్నారు. అంతేగాక, సబ్బాతు ఆచారములను ఆదివారమునకు మార్చిన విషయమును కూడ వారు ఎత్తి చూపుచున్నారు – యిది, పది యాజ్ఞలకు విరుద్ధమని వారు చెప్పుచున్నారు. సబ్బాతు దిన ఆచరణను మార్చిన విషయముకంటె మరి దేనిని కూడ వారు అంత గట్టిగా నొక్కి చెప్పుటలేదు, ఎందుకనగా, పది యాజ్ఞలను మార్చగలిగిన సంఘమునకు అందునుబట్టి చూడగా, సంఘమునకు (చర్చికి) ఉన్న శక్తి, అధికారము మిక్కిలి గొప్పది అని వారు వాదించుచున్నారు.

సువార్తకు విరుద్ధమైన దేనిని స్థాపించుటకు, స్థిరపరచుటకు బిషప్పులకు అధికారములేదని యీ విషయమును గురించిన మా బోధకులు రూఢిగా చెప్పుచున్నారు. ఈ విషయమంతయు ముందుగా చెప్పబడిన దానిలో వివరించబడెను, తొమ్మిదవ డిస్టింక్షన్ అను సంఘ చట్టమును గురించి చెప్పిన దానియంతటిలో కూడ యిది బోధింపబడెను. మానవ అభిప్రాయములను బట్టి సంఘ చట్టములు నిర్మించుట, పాపములకు పరిహారము పొందుటకును, దేవుని కృపను సంపాదించుకొనుటకు వారు యీ చట్టములను తప్పనిసరిగా అమలు జరుపవలెనని కోరుటయు, దేవుని ఆదేశములకును, దేవుని వాక్యమునకును బాహాటముగాను, స్పష్టముగాను విరుద్ధముగానున్నది. ఎందుకనగా, అట్టి చట్టములను తప్పనిసరిగా అమలు జరుపవలెనని కోరుటయు, దేవుని ఆదేశములకును, దేవుని వాక్యమునకును బాహాటముగాను, స్పష్టముగాను విరుద్ధముగానున్నది, ఎందుకనగా, అట్టి చట్టముల వలన మనము కృపను సంపాదించుకొనగలము అని అనుకొనుట క్రీస్తు శ్రేష్టతకున్న మహిమ యెడల దేవదూషణ చేయుటయె. ఇట్టి అభిప్రాయములు కలిగియున్నందుననే, మానవ ఆవేశములు అసంఖ్యాకములుగా పెరిగిపోయి, విశ్వాసమును గురించియు, విశ్వాసాయుతమైన నీతిమత్వమును గురించి బోధయును దాదాపుగా అణచివేయబడినవి. దాదాపు ప్రతిదినము నూతన పరిశుద్ధ దినములు, నూతన ఉపవాసములు అధికార పూర్వకముగా విధించబడుచున్నవి. దేవుని యొద్దనుండి కృపను, ప్రతి మంచి విషయమును సంపాదించుకొనుటకుగాను, నూతన ఆచారములు, పరిశుద్ధులను పూజించుటకైన నూతన విధానమును స్థాపించబడుచుండెను.

మరియు ఆహారము పదార్థములతోను, దినములతోను పాపమును జతపరచి వానితో



చేర్చుచు, దేవుని కృపను సంపాదించుకొనుటకు లేవీయులలోవలె, క్రైస్తవులలో సహ అట్టి పరిచర్యా క్రమమును దైవ ఆరాధనా నిర్బంధమును ఏర్పరరచి, క్రైస్తవ ప్రపంచమును ధర్మశాస్త్రమునకు దాసులుగా చేసి బాధించుట, కొందరు వ్రాయుచున్నట్లుగా, దేవుడే అపొస్తలులకు, బిషప్పులకు వానిని స్థాపించవలెనని ఆజ్ఞ యిచ్చెనని చెప్పువారు దేవుని ఆజ్ఞకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నారు. మోషే ధర్మశాస్త్రములోని ఉదాహరణలను బట్టి కొందరు బిషప్పులు తప్పు మార్గమున నడిపించబడిరి అన్నమాట చాలవరకు నమ్మదగినది. దీని ఫలిముగా, అసంఖ్యాకములైన నియమములు అమలులోనికి వచ్చినవి – ఉదాహరణముగా, పరిశుద్ధ దినములలో చేతులతో చేయగలిగిన ఏ పని చేసినను, అది మరణకరమైన పాపము (అది యితరులకు నియమించబడినది ఆచరిచక విడిచిపెట్టుటయు మరణకరమైన పాపము, కొన్ని ఆహార పదార్ధములు మనస్సాక్షిని అపవిత్రము చేయును, ఉపవాసము దేవునిని సమాధానపరచగలిగిన క్రియ, పాపక్షమాపణ ప్రకటనమును నియమింపబడిన సందర్భములో, దానిని ఎవరికై నియమింపబడిరో వారి దగ్గరనుండి క్షమాపణ పొందితేనేగాని, ఆ పాపము క్షమింపబడదు, అనగా, సంఘచట్టము ప్రకారముగా నేరమును అట్టిపెట్టుట కాక, సంఘ సంబంధమైన శిక్షలు అట్టిపెట్టుట అని స్పష్టముగా చెప్పబడినప్పటికిని, వారు దీనిని త్రోసిపుచ్చి, దీనికి భిన్నమైన దానిని చేసిరి.

మానవుల మనస్సాక్షులను బంధించుటకు అట్టి నిర్బంధములను క్రైస్తవ ప్రపంచముపై రుద్దుటకును, ప్రభావితము చేయుటకును బిషప్పులు యీ యాధిక్యతను, శక్తిని ఎక్కడ నుండి పొందిరి? అ.కా. 15:10లో శిష్యుల మెడపై మోయరాని కాడిని పెట్టవద్దని పరి. పేతురు నిర్బంధించుచున్నాడు మరియు 2 కొరింథీ 10:8లో కట్టుటకేగాని, నిర్మూలము చేయుటకు అధికార మివ్వబడలేదని పరి.పౌలు చెప్పుచున్నాడు. కనుక, యిట్టి నిర్బంధములచే ఎందుకు పాపముల సంఖ్యను వారు యిట్లు హెచ్చుగా పెంచుచున్నారు?

అయినను, దేవుని కృపను సంపాదించుకొను నమిత్తము లేక రోణకు యివి అవసరమని చెప్పునట్టి యిట్టి నిర్భంధములను పెట్టకూడదని నిర్బంధించు పాఠములు దైవ గ్రంధములో ఎన్నోగలవు. కనుకనే, పరి.పౌలు కొలొ. 2:16లో నిట్లు చెప్పుచున్నాడు. "కాబట్టి, అన్న పానములు విషయములోనైనను, పండుగ, అమావాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చునెవనికిని అవకాశమియ్యకుడి. ఇవి రాబోవు వాటి ఛాయయేగాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది". మరియు కొలొ. 2:20–23లో యిట్లు చెప్పుచున్నాడు. "మీరు క్రీస్తుతో కూడ లోకముయొక్క మూల పాఠముల విషయమై మృతిపొందిన వారైతే లోకములో బ్రదుకుచున్నట్టుగా మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి – చేతపట్టుకొనవద్దు, రుచి చూడవద్దు, ముట్టవద్దు అను విధులకు మీరు లోబడనేల? అవన్నియు

వాడుకొనుట చేత నశించిపోవును. అట్టివి... జ్ఞానరూపకమైవని యెంచబడుచున్నవి". తీతు. 1:14లో కూడ యూదుల కల్పనా కథలను, సత్యము నుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టవద్దని నిర్బంధించుచున్నాడు.

మానవ ఆదేశములను ప్రజలపై ఒత్తిడిగా పెట్టువారి విషయమై క్రీస్తు తానే యిట్లు చెప్పెను. "వారి జోలికిపోకుడి, వారు గుడ్డివారైయుండి గుడ్డివారికి త్రోవ చూపువారు" (మత్తయి 15:14). దేవునికి అట్టి పరిచర్యను నిరాకరించుచు ఆయన యిట్లు చెప్పెను. "పరలోకమందున్న నా తండ్రి నాటిన ప్రతి మొక్కయు పెల్లగింపబడును" (మత్తయి 15:13).

అసంఖ్యాకములైన యిట్టి నిర్బంధములనేకములు పెట్టుట ద్వారా మనస్సాక్షులను బంధించుచు సంఘమునకింత భారముపెట్టు అధికారము బిషప్పులకున్న యెడల, మానవ నిబంధనలను చేయుట, వానినమలుపరచుటను గురించి దైవ గ్రంథము ఎందుకు అంత తరచుగా అవి చేయకూడదని నిషేధించుచున్నది? పరిశుద్ధ లేఖనములు ఎందుకు వానిని దయ్యముల బోధలు అని పిలుచుచున్నది? ఊరకనే పరిశుద్ధాత్మ వారిని యిట్లు హెచ్చరించుట సాధ్యమా?

దేవునిని శాంతిపరచి కృపను సంపాదించుకొనుటకు సరిపడు మానవ పద్ధతులు సువార్తకు విరుద్ధములైయుండగా, అట్టి పరిచర్యనే చేయుచుండవలెనని బిషప్పులు కోరుట తగినది కాదు, యుక్తమైనదియు కాదు. క్రైస్తవ ప్రపంచములో క్రైస్తవ స్వాతంత్ర్యమును గురించిన బోధను నిలిపియుంచుట ఎంతో అవసరము. ఎందుకనగా, ధర్మశాస్త్ర సంబంధమైన దాసత్వము నీతిమంతుడుగా తీర్చబడుటకు అవసరములేదు అని పరి.పౌలు గలతీ 5:1లో చెప్పుచున్నాడు – "ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమును కాడిక్రింద చిక్కుకొనకుడి". ఎందుకనగా, సువార్త యొక్క ప్రధాన నిబంధనను నిలువబెట్టుకొని దానిని కొనసాగిచవలెను, అనగా, మన యోగ్యత, అర్హత ఏమి లేకుండగనే క్రీస్తునందలి మన విశ్వాసము ద్వారా దేవుని కృపను పొందుచున్నాము. మానవ కల్పిత పద్ధతులనుబట్టి దానిని పొందుటకు మనలో ఏ యోగ్యతయు, అర్హతయు లేదు.

కనుక ఆదివారమును గురించియు, తదితర సంఘ ఆదేశములు, ఆచారములను గురించి మనమేమి చెప్పవలెను? దీనికి మా గురువులే జవాబిచ్చుచున్నారు. అనగా సంఘములో సమస్తము క్రమముగాను, మర్యాదగాను జరుగునట్లు బిషప్పులుగాని, సంఘ కాపరులుగాని నిబంధనలు చేయవచ్చును గాని యివి దేవుని కృపను పొందుటకు అనివార్య సాధనములనిగాని, పాపములకు పరిహారము గావించునవి యనిగాని, యివి దేవుని పరిచర్యకును, ఆరాధనకును అవసరమైనవి గనుక, మానవ మనస్సాక్షులను బంధించుటకు అవసరమైనవనిగాని, వానిని



ఆచరింపక వదలిపెట్టుట ఎవరికి అపరాధముగా లేకపోయినప్పటికిని వానినట్లు వదలివేయుట పాపమని యెంచుటగాని తగదని చెప్పిరి. కనుక పరి. పౌలు 1 కొరింథీ 11:5లో స్త్రీ సంఘములో తలమీద ముసుకు వేసికొనవలెనని చెప్పుచున్నాడు. అదే విధముగా, బోధకులు కూడ సంఘములో అందరు ఒకేసారి మాట్లాడక ఒకరి తరువాత ఒకరు వరుసగా మాట్లాడవలెనని ఆదేశమిచ్చుచున్నాడు.

సంఘములో ప్రేమ, సమాధానములు నెలకొల్పబడగలందులకు, క్రైస్తవ సభలో అట్టి మాదిరిగానే ఆచరింపబడును. సబ్బాతు దినమునకు మారుగా ఆదివారము నియమించబడినది గనుక అది తప్పనిసరిగా ఆచరించవలసిన నియమము అని చెప్పుదురు బహుగా పొరబడుచున్నారు. ఎందుకనగా, పరిశుద్ధ లేఖనములు సబ్బాతును రద్దు చేసెను మరియు, సువార్త బయలుపరచబడిన తరువాత, పురాతన చట్టబద్ధములైన ఆచారములు అన్నియు విసర్జింపవచ్చును అని బోధించును. అట్లయినప్పటికిని, ప్రజలు తృనిసరిగా ఎప్పుడు సమావేశము కావలెనో తెలియగలందులకై, ఏదో యొక దినమును నిర్ణయించుట అవసరమయ్యెను. ఈ లక్ష్యముతో క్రైస్తవ సంఘము ఆదివారమును నిర్ణయించినది, యిట్లు చేయుట వలన కూడ క్రైస్తవ స్వాతంత్ర్యమును గురించిన మాదిరి ప్రజలు తెలిసికొనుటకు వీలగుననియు, సబ్బాతు దినమునుగాని, మరి ఏది నమునైనను గాని ప్రత్యేకముగా ఆచరించుట అవసరములేదని ప్రజలు తెలిసికొనుటకును యిది సహాయకరముగా నుండునని యెంచి సంగము యీ మార్పు చేయుటకు ఉత్సామముగ నిష్టపడెను.

చట్టమును మార్పు చేయుటలోను, నూతన నిబంధన ఆచారములలోను, సబ్బాతును మార్చుటలో చాల లోపభూయిష్టమైన వాదములు సన్యాసాశ్రమ శపథములందు జరిగినవి. ఈ వాదములన్నియు కూడ క్రైస్తవ ప్రపంచములో లేవీయుల లేక యూద మతములోని దైవ ఆరాధనవలె ఉండవలెనని అసత్యమైన తప్పు అభిప్రాయముల నుండియే ఉద్భవించి రక్షణకు అవసరమైన నూతన ఆచారములను సంక్రమింపజేయుమని క్రీస్తు అపొస్తలులకు, బిషప్పులకు ఆజ్ఞ యిచ్చెనని చెప్పిరి. ఎప్పుడైతే విశ్వాసాయుతమైన నీతిమత్వమును గురించిన బోధ యిక ఎంత మాత్రమును విపులముగాను, శుద్ధముగాను బోధింపబడి ప్రకటింపబలేదో, అప్పుడే యీ సిద్ధాంతములు ప్రవేశపెట్టబడెను. ఆదివారము భగవత్సరమైన బాధ్యతగాను, విధిగాను అనుసరించకూడదని కొందరు వాదించుచు, ఆయనను, దానిని దాదాపుగా భగవత్సరమైన బాధ్యతగానే ఎంచుచు విశ్రాంతి దినమున ఎట్టిపని, మరియు ఎంతపని చేయవచ్చునో ఆదేశించుచున్నారు. అవి మనస్సాక్షి బంధకములు తప్ప ఆ వాదములు మరేమి కాగలవు? మానవ సద్దతులను తెలియపరచి తగ్గించవలెనని యిట్లు చేసినను, ఆ విధులు ఆచరించుట అవసరమును అభిప్రాయము వాడుకలో నున్నంతకాలము, వాని సర్దుబాటుగాని, వాని తీవ్రత

తగ్గించుట గాని జరుగును. క్రైస్తవ స్వాతంత్ర్యమును గురించిగాని, విశ్వాసాయుతమైన నీతిమత్వమును గురించిగాని, ప్రజలలో సరియైన అవగాహనము, గ్రహింపు లేనంత కాలము యీ యుద్దేశము నిలిచియే యుండును.

రక్తమును, గొంతు పిసికి చంపిన దానిని తినకూడదని అపొస్తలులు నిర్దేశించిరి. ఇట్టి నిర్భంధమును ఎవరు యిప్పుడు పాటించుచున్నారు? దీని ననుసరించనివారు పాపము చేయుట లేదు, ఎందుకనగా, అట్టి దాసత్వముతో మనస్సాక్షులను బాధపెట్టవలెనని అపొస్తలులు కోరలేదు కాని, ఎవరికి కష్టము కలుగజేయకుండ ఉండు నిమిత్తము కొంతకాలము దానిని తినవద్దని ఆజ్ఞాపించెను. క్రైస్తవ సిద్ధాంతములోనున్న ప్రధాన నిబంధనను ఒకడు గమనించవలెను మరియు యిది అపొస్తలుల తీర్మానము వలన కొట్టివేయబడలేదు.

పురాతన చట్టము లేవియు అక్షరానుసారముగా అనుసరించబడలేదు. ఈ చట్టములు అతి సునిశితముగ ఆచరించెడివారిలో సహా, దినములు గడిచేకొలది, వానిలో అనేకమైనవి నిరుపయోగములగుచున్నవి. ఈ సూత్రములు అవసరములైనవిగాను, వాని నలక్ష్యము చేసినందువలన మనస్సాక్షికి అపాయమేమియు కలుగదను యీ సూత్రముల తీవ్రతను తగ్గించుట అలవరచుకొంటేనే తప్ప, యీ విషయములో సలహా నిచ్చుటకుగాని, మనస్సాక్షికి సహాయము చేయుటకుగాని సాధ్యముకాదు.

పాపము కలుగకుండ ఆచరింప కలిగిన ఆవేశములను అప్పనిసరిగా ఆచరించవలెనని బిషప్పులు ఒత్తిడి చేయకుండిన యెడల, ప్రజలందరు వారికి లోబడి యుండవలెననెడి విషయమును నిలువబెట్టుకొనెడివారే. ఇప్పుడు వారు ప్రభు సంస్కారములో ఒక పదార్థమునే సంఘస్థులకు అందించుచున్నారు. రెండు పదార్థములు అందించుట అను విషయమును వారు నిషేధించుచున్నారు. మరియు అభిషిక్తులు వివాహము చేసికొనకూడదని నిర్బంధించుచున్నారు, మరియు అది నిస్సందేహముగా ప్రమాణము చేయనిచో, ఎవరిని యీ అభిషిక్త సేవలోనికి చేర్చుకొనరు. వారి గౌరవమునకును, హోదాకును అతరాయము కలుగునట్లుగా మాతో సమాధానమును, ఐక్యతను పునరుద్ధరించవలెనని మా సంఘములు బిషప్పులను కోరుట లేదుగాని, (అత్యవసర పరిస్థితులలో అట్లు చేయవలెనని బిషప్పులపైనున్న పూజి ధర్మమై యున్నప్పటికిని) కాని సార్వత్రిక క్రైస్తవ సంఘ అలవాటులకు వ్యతిరేకముగా ప్రవేశపెట్టబడిన వానిని, పూర్వకాలములో క్రైస్తవ సంఘములో లేనటువంటి వానిని, హేతు పర్యవేక్షితముగాని కొన్ని భారములను సడలించమని మాత్రమే కోరుచున్నారు. వానిని ప్రవేశపెట్టినప్పుడు కొన్ని కారణములుండవచ్చునుగాని, యిప్పుడు మన కాలమునకు అవి సరిపడునవి కావు. మరికొన్ని పద్ధతులు, ఆదేశములు పూర్తిగా గ్రహించుకొనుటకై వాని ప్రవేశపెట్టి యుండవచ్చునను దానిని కాదనలేము, కనుక, బిషప్పులు వీని తీవ్రతను తగ్గించుటకు



సహృదయులై యుండవలెను. ఎందుకనగా, యిట్టి మార్పులు క్రైస్తవ సంఘముల ఐక్యతను ఏమాత్రమును నిర్మూలము చేయవు. ఎందుకనగా, మానవ కల్పితములైన అనేక చట్టములు కాలము గడచుకొలది నిరుపయోగమగుచు, అవి బాధ్యతాయుత ఆచారములుగా పరిగణింపబడలేదు. దీనికి పోవు చట్టమే నిదర్శనము. ఈ విధముగా చేయుట వారికి ఎట్లైనను అసాధ్యమైనచో, పాపము లేకుండ ఆచరింపబడనేరని మానవ కల్పిత పద్ధతులను వారు సడలింపు చేయలేకపోయినను, వానిని రద్దు చేయలేకపోయినను, మనుష్యులకంటె దేవునికి లోబడవలెనను అపొస్తలిక సూత్రమును మేము పాటింపబద్దులమైయున్నాము.